



అనుదినం జనపక్షం

నవతెలంగాణ



1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 01 ఫిబ్రవరి 2023

హనుమకొండ కలెక్టర్ బదిలీ.. నూతన కలెక్టర్‌గా సిక్త..




నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిజామాబాద్ జిల్లా కు కలెక్టర్ గా బదిలీ అయ్యారు. మంగళవారం 15 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా రాజీవ్ గాంధీ హనుమంతు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా సిక్త పట్నాయక్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జూనియర్ కళాశాలలో బయోమెట్రిక్ హాజరు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు అమలు ప్రారంభమైనదని జిల్లా ఇంటర్ విద్యాధికారి పి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. సోమవారం నుండి అన్ని కళాశాలలో బయోమెట్రిక్ మిషన్లు ప్రారంభించామన్నారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బయోమెట్రిక్ హాజరుకై ప్రత్యేక వెబ్సైట్ రూపొందించారన్నారు. కళాశాలలో బయోమెట్రిక్ మిషన్లను వాడడం రోజువారి సెలవులు ఆన్ డ్యూటీ తదితర నమోదుపై సందేహాల నివృత్తికి నేడు ఇంటర్ విద్యా కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి కళాశాల నుంచి ఇన్చార్జి హాజరు కావాలని ఆయన సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్
- కమలాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు




నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి, కమలాపూర్

దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణ, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలకేంద్రంలో రూ.43.5 కోట్లతో నిర్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే బాలికలు, బాలుర గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రూ.1.50 కోట్లతో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు, రూ.1.71 కోట్లతో ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం, రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటి హాలు, రూ.25 లక్షలతో అయ్యప్పస్వామి గుడి, రూ.30 లక్షలతో పెద్దమ్మ గుడి, గౌడ సంఘం కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో మార్కండేయ ఆలయానికి స్థానిక తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో మంత్రి శంకుస్థాపన చేశారు. రైతు వేదిక ప్రాంగణంలో రూ.69.85 లక్షలతో నిర్మించిన వివిధ కుల సంఘాల భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యాసంస్కరణలు చేస్తుందన్నారు. విద్య, వైద్యం, రైతు సంక్షేమం తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందన్నారు. రాష్ట్ర పురోగతిని చూసి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు వారి రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల, బాలుర రెసిడెన్షియల్ విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మంత్రి కేటీఆర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. అమ్మాయిలు గట్టిగా అడగాలని, మీరు అడిగితేనే ఏం చేయాలన్నది తమకు తెలుస్తుందన్నారు. 10, 11 తరగతులు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలను ప్రత్యేక ఒక బస్సు ఏర్పాటు చేసి టి-హబ్‌కు తీసుకువెళ్లి అక్కడ జరిగే కార్యక్రమాలు చూపించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా గురుకులానికి ఒక కంప్యూటర్ ల్యాబ్‌ను మంజూరు చేశారు. గురుకులంలో సీసీ కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినులు వేడి నీళ్లతో స్నానం చేసుకునేలా హీటర్లు ఏర్పాటు చేయాలన్నారు.

మా రామన్న సంతృప్తి చెందిండు.. : మంత్రి గంగుల కమలాకర్

ఇక్కడ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో వెనుకబడిన తరగతుల పిల్లలు మంచిగా మాట్లాడుతుంటే మా రామన్న సంతోషపడ్డడు.. మాకు కావాల్సిందిదేనని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 17 బిసి గురుకులాలు వుంటే, రాష్ట్రం ఏర్పడిన తరువాత 310 గురుకులాలు ఏర్పాటు చేసి 1 లక్షా 65 వేల మంది వెనుకబడిన తరగతుల పిల్లలు చదువుకునేలా చేసిన సరస్వతి మన సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ అర్బన్ జడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఒడితెల సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, డాక్టర్ టి. రాజయ్య, నన్నపనేని నరేందర్, వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్, హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్‌డిఓ వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అడ్డగింత, అరెస్టులు.. బారీ బందోబస్తు



కేటీఆర్ కాన్వాయ్‌ని ఎన్ఎస్‌యూఐ అడ్డగింత

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలకేంద్రంలో మధ్యాహ్నం మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కి అడ్డంగా ఎన్ఎస్‌యుఐ విద్యార్థులు వచ్చి నిరసన తెలిపే ప్రయత్నం చేశారు. ఆగ్రహించిన బీఆర్ఎస్ నేతలు వారిపై దాడి చేశారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో కమలాపూర్ మండలంలోని పలువురు కాంగ్రెస్ నేతలను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని మడికొండ పోలీసు ట్రైనింగ్ కాలేజీకి తరలించారు. ముందస్తు అరెస్టులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎన్ఎస్‌యుఐ విద్యార్థులు నిరసనకు దిగారు.

కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్

మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటారని భావించిన పోలీసులు పలువురు కాంగ్రెస్ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి మడికొండ పోలీసు ట్రైనింగ్ కాలేజీకి తరలించారు. ఈ విషయం తెలియగానే హన్మకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మడికొండ పోలీసు ట్రైనింగ్ కాలేజీకి వెళ్లి వారిని పరామర్శించారు. మంత్రుల పర్యటనలకు ముందస్తు అరెస్టులు చేయడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

మంత్రి పర్యటనకు 'ఈటల' దూరం..

హుజురాబాద్ నియోజకవర్గంలో కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్‌లో రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనకు మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దూరంగా వున్నారు. మంగళవారం మంత్రి కేటీఆర్ 'ఈటల' సొంత మండలం కమలాపూర్‌లో రూ.49 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



సీఎంస్థాయి బందోబస్తు

కమలాపూర్ మండలంలో రూ.49 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. మంత్రి కేటీఆర్ పర్యటనకు సీఎం స్థాయి బందోబస్తును వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అడుగడుగునా నిఘా పెట్టారు.

నేటి నుండి మినీ మేడారం జాతర షురూ....





నవతెలంగాణ -తాడ్వాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో నేటి నుంచి నాలుగు రోజులపాటు మినీ మేడారం జాతర జరగనుంది. ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేసింది. మేడారం, కన్నెపల్లిలో మండమేలిగే (మినీ జాతర) పండుగ సందర్భంగా పూజారులు అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇప్పటికే జాతరకు ఆలయ కమిటీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అధికారులు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సందర్శకులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం రూ.కోటి52లక్షలు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య చెప్పారు. నిధులను వివిధ శాఖలకు కేటాయించి జాతరకు హాజరయ్యే భక్తులకు మెరుగైన వసతులు కల్పించనున్నారు. మేడారం మహా జాతర 2 సంవత్సరాల కోసారి జరుగుతుంది. కాగా మినీ జాతరకు 5 నుండి 10 లక్షల వరకు సందర్శకులు వస్తారని అంచనా. గద్దెల ప్రాంగణంలో చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. జంపన్నవాగులో వాటర్ ట్యాప్‌లను అమర్చారు. మహిళల కోసం దుస్తులు మార్చుకునే గదులు కూడా అందుబాటులోకి తెచ్చారు. తాగునీటి కోసం మిషన్ భగీరథ కింద పది మినీవాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. వరంగల్, హన్మకొండ నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు లను నడిపిస్తోంది.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నేటి నుండి (బుధవారం) మొదలయ్యే మినీ జాతరకు వారం రోజుల ముందు నుండే కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు డిపిఓ వెంకయ్య పూర్తి చేశారు. 300 మంది పారిశుద్ధ్య కార్మికుల తోటి జాతర పరిసరాలలో బస్టాండ్ మ్యూజియం టెంపుల్ చిలకలగుట్ట ఐటిడి క్యాంప్ ఆఫీస్ టెంపుల్ బయట ప్రాంతం హరిత హెూటల్ షెడ్లు తదితర ప్రాంతాలలో టీములు ఏర్పాటు చేసి పనులు నిర్వహిస్తున్నారు. ఇన్చార్జి ఎంపీఓగా బి శ్రీకాంత్ నాయుడు, మరో ముగ్గురు ఇన్చార్జి ఎంపీఓలు, మేడారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో 50 మంది ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజా రులు క్యూలైన్ల ద్వారా దర్శనం చేస్తున్నారు. కరోన పట్ల అవగాహన కల్పిస్తున్నారు. గద్దెల వద్ద తొందరగా దర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు

మినీ మేడారం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం గద్దల ప్రాంగణంలోని ఎండోమెంట్ కార్యాలయం ప్రాంగణంలో పోలీసులు పోలీస్ ఔట్ పోస్ట్ (మినీ పోలీస్ స్టేషన్) కేంద్రం ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణంలో దొంగతనాలు, అసాంఘిక చర్యలు జరగకుండా పటిష్ట భద్రత చర్యల్లో భాగంగా మినీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు

పూజారుల సంఘం, ఎండోమెంట్

మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలపారు. మంగళశారం ఎండోమెంట్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మినీ జాతర విజయవంతం చేయడానికి ఆదేశాలిచ్చారు. మండ మెలిగే పండుగ అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వనదేవతలు దర్శించుకునేలాఏర్పాట్లు చేశామన్నారు.



ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమతో ఉపాధి

- ఇండస్ట్రీస్ జీఎం నరసింహమూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో రైతులతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ నరసింహమూర్తి అన్నారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో మంగళవారం అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్ వారు జిల్లా ఎగుమతి కేంద్రం సామర్థ్యం పెంపుపై అవగాహన సదస్సును నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ నరసింహమూర్తి, స్పైస్ బోర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ విశిష్ట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చీఫ్ మేనేజర్ అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు. ఎగుమతుల అభివృద్ధితో రైతు సరుకులకు మంచి ధర లభిస్తుందని అన్నారు. ఎగుమతి సంస్థలు దేశ విదేశా ట్రేడ్ ఫెర్‌లో పాల్గొంటే చాలా విషయాలు తెలుస్తాయన్నారు. ఈ అవగాహన సదస్సులో ఎగుమతులు, లైసెన్సింగ్ విధానము, బ్యాంకు రుణ సదుపాయాలు, ఎగుమతుల పేమెంట్, గ్యారంటీ బీమా సదుపాయం, ఎగుమతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, తదితర విషయాలను ప్రొజెక్టర్ ద్వారా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈసిజిసి సీనియర్ మేనేజర్ కామేశ్వర్ రావు, లక్ష్మణ్ కుమార్, విశ్వనాథ్, రఘునాథ బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు చంద్రమౌళి, వేద ప్రకాష్, అల్లే సంపత్, గోరంటాల యాదగిరి, హరినాథ్, రాజేశ్వర్ రావు, సుమన్, సంపత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 20న మత్స్య సొసైటీ అధ్యక్షుల రాష్ట్ర సదస్సు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫిబ్రవరి 20న మత్స్య సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్ లతో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేశామని, సదస్సుకు మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కేరళ మత్స్య ఫెడరేషన్ చైర్మెన్ వి. మనోహర హాజరౌతున్నారాణి టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు. మంగళవారం హనుమకొండ రామ్‌నగర్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 20, 21 తేదీలలో హైదరాబాద్ లో దేశవ్యాప్తితంగా మత్స్య కారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ స్థాయి మత్స్య కారుల సమావేశాలను హైదెరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 10శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ప్రతీ మత్స్య సొసైటికి 10 లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. 50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలన్నారు. చెరువులు కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి రక్షించాలని, శాటిలైట్ సర్వే చేయించి హద్దురాళ్ళు ఎర్పాటు చేసి, భూకబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు. ఉచిత చెప పిల్లలకు బదులుగా నగదు రూపంలో బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని, .ప్రతి మండల కేంద్రంలో హెూల్‌సేల్ చేపల మార్కెట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో చనిపోయిన చేపలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి సోసైటికి రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య, రాష్ట్రకార్యదర్శులు గొడుగు వెంకట్, బోదెన్కి చందు, మునిగేలా రమేష్, ఉపాధ్యక్షులు పడాల నాగేశ్వర్ రావు, మురారి మోహన్ తదితరులు పాల్గొన్నారు,

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)




నవతెలంగాణ-భూపాలపల్లి

పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టుకు నేందుకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్రంలో పోడు భూముల పట్టాలతో పాటు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు 280, 283, 284, 285 సర్వే నెంబర్‌లలోని 24 ఎకరాల భూమి లో పార్టీ అద్వర్యములో నిర్వహిస్తున్న గుడిసె వాసుల పోరాటం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన ఏర్పాటుచేసిన గుడిసె వాసుల సమావేశంలో వెంకటేష్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 పైగా సెంటర్లలో ఇండ్ల స్థలాల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకున్న దాఖలాల్లేవన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బడా పెట్టుబడిదారులు చెరువులను కబ్జా చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలి ఇస్తున్నట్టుగానే పేద ప్రజలు గుడిసెలు వేసుకుంటే పట్టాలు ఇవ్వాలన్నారు. లేదంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దమెర కిరణ్ ,చెన్నూరి రమేష్ ,కంపెటి రాజన్న, పొలం రాజేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు.డబ్బా రాజన్న, పొలం చిన్న రాజేం దర్, అత్కురి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో బరిలో దిగేదెవరు..?

- 'పాడి'నా.. 'గెల్లు'నా..అధిష్టానం మొగ్గు ఎటో..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హుజురాబాద్ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరు ? గెల్లు శ్రీనివాసా..? లేక పాడి కౌశిక్‌రెడ్డినా ? ఎక్కడ చూసినా ఇదే చర్చ. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల్లో రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో ఆసక్తికరమైన చర్చ సాగింది. కమలాపూర్ మండలంలో ఎక్కడ చూసినా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఫ్లెక్సీలే దర్శనమిచ్చాయి. ప్రచారంలో 'పాడి', ఆచరణలో 'గెల్లు'నా ? అన్న చర్చ కూడా సాగింది. మంత్రి కేటీఆర్‌తో హెలికాప్టర్‌లో గెల్లు శ్రీనివాస్ యాదవ్ రావడం గమనార్హం. దీంతో చర్చ వీరిద్దరి చుట్టే తిరిగింది. మంత్రి కేటీఆర్ పర్యటనలో 'పాడి' వన్‌మ్యాన్ షోగా నిలిచారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు కోసం పెద్ద సంఖ్యలో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పనిచేసినా, విజయం సాధించలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ మీద మాత్రమే కేంద్రీకరించడం సాధ్యం కాదు. ఈ దశలో నియోజకవర్గంలో పటిష్టవంతమైన నాయకత్వాన్ని రూపొందించాల్సి వుంది. అందులోభాగంగానే మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో పర్యటించారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఇద్దరు నేతల్లో ఎవరికి రాష్ట్ర నాయకత్వం మొగ్గు చూపుతుందోనన్న చర్చ నియోజకవర్గంలో చోటు చేసుకుంది.

హుజురాబాద్ నియోజకవర్గంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరనే విషయం నియోజకవర్గంలో ఉత్కంఠతకు దారితీసింది. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఓడిపోయిన విషయం విదితమే. మంగళవారం మంత్రి కేటీఆర్ పర్యటనలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అంతా తానేనన్నట్టుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. గెల్లు శ్రీనివాస్ యాదవ్ స్వయంగా మంత్రి కేటీఆర్‌తో హైద్రాబాద్ నుండి హెలికాప్టర్‌లో వచ్చినా, ఆయన ఎక్కడ హడావుడి చేయకపోవడం గమనార్హం. కమలాపూర్ మండలంలో జరిగిన కార్యక్రమాల్లో 'పాడి' తన ఆధిపత్యం కనిపించేలా తీవ్రంగా ప్రయత్నించారు.

అధిష్టానం మొగ్గు ఎటో..?

వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిత్వం తనదంటే తనదన్న ధీమాతో ఇద్దరు నేతలున్నారు. ఉప ఎన్నికలలో ఓడిపోయినా పార్టీకి విధేయతతో గెల్లు శ్రీనివాస్ యాదవ్ పనిచేస్తున్నారు. పార్టీలో విధేయత కలిగిన నేతగా 'గెల్లు'కు పేరుంది. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవినిచ్చి నియోజకవర్గంలో 'ఈటల'కు ప్రత్యామ్నాయ నాయకత్వం రూపొందించే ప్రయత్నం చేసింది. ఉప ఎన్నికల్లో 'పాడి' చేరిక పెద్దగా ప్రయోజనం కలిగించలేదు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో నాకే అభ్యర్థిత్వం దక్కుతుందని 'పాడి' తన సన్నిహితుల వద్ద ధీమా వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనలో ప్రచారంలో 'పాడి' తనదైన శైలిలో దూసుకుపోయారు. సామాజిక సమీకరణలే తనకు అభ్యర్థిత్వాన్ని తెచ్చిపెడుతుందని 'గెల్లు' వర్గం ధీమాతో వుంది. ఏదేమైనా మంత్రి కేటీఆర్ పర్యటనలో సర్వత్రా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిత్వంపైనే ఆసక్తికరంగా చర్చ సాగింది.

రెండు వర్గాలుగా బీఆర్ఎస్

హుజురాబాద్ నియోజకవర్గంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిలు భిన్న ధృవాలుగా మారిపోవడంతో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఒకవైపు 'గెల్లు', మరోవైపు 'పాడి'లతో కార్యకర్తలకు ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. 'గెల్లు'తో పనిచేయించుకుంటే 'పాడి'కి కోపం, 'పాడి'తో పనిచేయించుకుంటే 'గెల్లు'కు కోపం. దీంతో సగటు బిఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల్లో ఈ ఇద్దరు నేతల సారధ్యంలో పార్టీ నిలువునా చీలిపోవడం గమనార్హం. వచ్చే ఎన్నికల నాటికి హుజురాబాద్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించాలంటే ఈ పరిస్థితులన్నింటినీ చక్కదిద్దుకోవాల్సి వుంది. ఇప్పటికే పలువురు కీలక నేతలు ఇద్దరు నేతల పంచెన చేరిపోయారు.



రేగొండ మండలం లోనే కొనసాగించాలి

నవతెలంగాణ-రేగొండ

చెంచుపల్లి గ్రామాన్ని రేగొండ మండలంలోని కొనసాగించాలని మంగళవారం పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై చెంచుపల్లి గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం గోరి కొత్తపల్లి మండలాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా రేగొండ మండలానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంచుపల్లిని గోరుకొత్తపల్లిలో కలపద్దని రేగొండలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చెంచులు రేగొండ మండల కేంద్రంలోని పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గ్రామానికి చెందిన సర్పంచ్ బండి లస్మక్క మాట్లాడుతూ ఏ ఎనిమిది కిలోమీటర్లు ఉన్న గోరు కొత్తపల్లికి వెళ్లలేమని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి , జిల్లా కలెక్టర్ లను కలిసి వినతి పత్రం అందిస్తామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఆలోచించి గ్రామాన్ని రేగొండలో కొనసాగించే వరకు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెంచుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి



నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని అలుబాక శాఖ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రచ్చ బురయ్య (55) మంగళవారం మృతి చెందారు. మృతదేహానికి సీపీఐ(ఎం) నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, వంకా రాములు,రాయపూడి ఏసురత్నం, తోట నాగేశ్వరరావు, కష్ట ,సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యలపై చర్చించాలని కోరుతూ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సరోజ మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడి అంగన్వాడీలకు బడ్జెట్ కేటాయింపులు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, బోనస్ సౌకర్యం, పెండింగ్ టీఏ, డీఏ ఇతర అలవెన్స్‌లను చెల్లించేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని , ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని , నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని, వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్నేహబిందు, సంధ్య, మల్లికాంబా, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు న్యాయం జరగకుంటే ఉద్యమం ఉధృతం

- వ్యకాస రాష్టకమిటీ సభ్యులు ఎన్నకూస కుమార్



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

గుడిసె వాసులకు న్యాయం జరిగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వ్యకాస రాష్ట్రకమిటీ సభ్యులు ఎన్నకూస కుమార్ డిమాండ్ చేశారు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో ఇండ్లస్థలాలు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని రెండు నెలలుగా పోరాటం చేస్తుంటే, మంగళవారం గుడిసెలను రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తొలగించడమే గాక బెదిరింపులకు పాల్పడ్డారు. పేదలు అడ్డుకుని తమకు ఇండ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇచ్చేంతవరకు ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నిలువ నీడలేక అల్లాడుతున్నామని వాపోయారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినా కబ్జాల పేరిట కనుమరుగైనా పట్టించుకోని పాలకులు, అధికారులు తమపై నిర్బంధాలకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. గుడిసె వాసులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం 5లక్షల రూపాయలివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్, ఇరుగు రాజమ్మ, రేణుక, సుజానా, మోటం నవ్య, యశోద, చిరంజీవి, జాన కొమురయ్య, ఎడ్ల ఆగయ్య, గుడిసె వాసులు పాల్గొన్నారు.





కోటగుళ్ళు గోశాలకు ఎల్ఈడీ లైట్లు బహూకరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లోని గోశాలకు రూ.6 వేలతో ఎల్ఈడీ లైట్లను ముక్కెర రాఘవులు గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ముక్కెర హేమంత్ గౌడ్ మంగళవారం బహూకరించారు. గతంలో దిగంగత రాఘవులు గౌడ్ కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టుగా పనిచేశారు. ఆయన జ్ఞాపకార్థంగా లైట్లను అందజేసినట్లు కుమారుడు హేమంత్ తెలిపారు.

ఏఎమ్మార్ సీఎండీని కలిసిన మల్లారం గ్రామస్తులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ సీఎండీ మహేశ్వర్‌రెడ్డిని మంగళవారం మల్లారం గ్రామ శ్రీభక్త ఆంజనేయస్వామి భజన మండలి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోట సమ్మయ్య, శ్రీనివాస్, శ్రీనాత్, శేఖర్, లింగన్నపేట రమేష్,నర్సింగం, రవి,సాగర్ రావు,లింగయ్య, లక్ష్మన్, శివకష్ణ పాల్గొన్నారు.



ములుగు జిల్లా కేంద్రానికి సమ్మక్క సారలమ్మ నామకరణం చేయాలి

నవతెలంగాణ-వెంకటాపూర్

ములుగు సమ్మక్క-సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ సలహాదారులు మండలి డైరెక్టర్ కేతిరి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఇతర జిల్లాలకు దేవతల పేర్లు పెట్టిన కేసీఆర్ ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ నామకరణం చేయక పోవడం దారుణమన్నారు. ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ 2013లో తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీరా ములుగు వచ్చిన సందర్భంగా సమ్మక్క సారక్క దయవల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ములుగు కేంద్రంగా సమ్మక్క సారక్క జిల్లా చేస్తానని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. రెండవ తేదీన సమ్మక్క సారక్క సన్నిధిలో దీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాత్కాలికంగా వైటీసీ భవనంలో జాకారం వద్ద తరగతులు ప్రారంభిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నామిండ్ల రాజు, జూపాక రవి, ఆనందం, అన్నబోయిన సదానందం, ఓడ మహేష్, మల్లేష్ దిగిని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ- భూపాలపల్లి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు పిలుపుని చ్చారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్య నారాయణ రావు చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర ఆరవ రోజుకు చేరుకుంది. మంగళవారం భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గడ్డిగానిపల్లిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటంతో కూడిన గోడపత్రికను జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం గడ్డి గాని పల్లి, సెగ్గంపల్లి, కాశీంపల్లి, చల్లూరిపల్లి, బెడ్డెలపల్లి, సీఆర్ నగర్, బాంబులగడ్డ వరకు కొనసాగింది. పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన జెండాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తోందని ఆరోపిం చారు. మతకలహాలను సష్టిస్తూ ఓటు బ్యాంక్ రాజకీయాలను నడుపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై ఈడీ, సీబీఐ ద్వారా దాడులు చేయించడం, నోటీసులు జారీచేయడం, కేసులు నమోదు చేసి భయాభ్రాంతులకు గురిచేస్తోం దని విమర్శించారు. ఇక అభివద్ధిని పక్కన పెట్టి రాజకీయ లబ్దికోసమే పాలనను కొనసాగిస్తోం దన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ, రాజరిక పాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలోని హామీల అమలును విస్మరించి బూటకపు వాగ్దానాలతో, కళ్లబొల్లి కబుర్లతో కాలయా పన చేస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలందరూ కార్యోన్ముఖులై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ జోడో యాత్రలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఐఎన్టియుసి నాయకులు జోగు బుచ్చయ్య, బుర్ర కొమురయ్య కౌన్సిలర్ దాట్ల శ్రీను, పద్మ, అంబాల శ్రీనివాస్, తోట రంజిత్, బౌతు రాజేశ్, బౌతు విజయ్, దుర్గం ఆంజనేయులు, ఆకుదారి సంపత్, గజ్జె నవీన్, జాడి అభివర్ధన్, ఆకుదారి సుబ్బారావు, భౌతు రాజేశ్, బడితెల స్వామి, బడితెల ప్రసాద్, జోరు వెంకటేశ్వర్లు, గోనె శివ, గోపి, బాలరాజు, చల్లూరి సారయ్య, దుర్గం రఘు, తిరుపతి, అనిల్ రావు, అరుణ్ రావు, శ్రీను, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దివాకర

వతెలంగాణ -రేగొండ

ఒగొండ మండలంలోని లింగాల పాఠశాలలో జరుగుచున్న మన ఊరు మనబడి పనులను మంగళవారం భూపాలపల్లి అదనపు కలెక్టర్ దివాకర పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలను పరిశీలించి పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, ఎంపీడీవో సురేందర్, మండల పంచాయతీ అధికారి, సర్పంచ్, విజయ మహేందర్, ఏపీవో జమీర్ పాష, ఎంఈఓ ప్రభాకర్, టీఏలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



'ఫిబ్రవరి 1, 2న మౌన దీక్షకు అనుమతివ్వాలి'

నవతెలంగాణ- ములుగు

ఫిబ్రవరి 1, 2న జరిగే వీఆర్ఏల మౌన దీక్షకు అనుమతి ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ కలిసి వీఆర్ఏల సంఘం నేతలు మంగళవారం వినతి పత్రం అందించారు. వీఆర్ఏ ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ వీఆర్ఏల రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1, 2 వరకు రాష్ట్ర విఆర్ఏ జేఏసీ నాయకత్వంలో హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో మౌన దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వీఆర్ఏల అధ్యక్షుడు పాండవుల మహేందర్, ఉపాధ్యక్షుడు కాసర్ల రాజయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ జేఏసీ జిల్లా కన్వీనర్ కుర్రం తిరుపతి రాజు ,ములుగు మండల అధ్యక్షులు నన్న బోయిన సురేష్, అజ్మీర దాస్, ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు జబ్బ నగేష్, గోవిందరావు పేట ఉపాధ్యక్షుడు సాంబయ్య, లక్ష్మి తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.

త్వరలో జిల్లా కేంద్రంలో ఆర్టీఓ కార్యాలయం ప్రారంభం

- మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభం అవుతుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ తెలిపారు. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను మంగళవారం మాజీ ఎంపీ సీతారాం నాయక్ కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ములు గును నూతన జిల్లాగా ప్రకటిస్తూ వాహనదారుల సౌలభ్యం కోసం ఆర్టీఓ ఆఫీస్‌ను కుడా ప్రారంభిం చాలని ఆదేశించారని, ఇందుకు అనుగుణంగా ఆర్టిఓ ఆఫీస్ మంజూరు చేస్తూ ములుగు జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు టీఎస్ 37 నంబరు కేటాయించాలని సంబంధిత అధికారులను సూచించారని అన్నారు. చాలా కాలంగా ములుగు లో ప్రారంభం కానీ ఆర్టీవో ఆఫీస్ ప్రారంభానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. అనంతరం కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.



సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

- తాహసిల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంపూర్ణ అంధత్వ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్ర మాన్ని నిర్వహిస్తుందని తహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. మంగళ వారం స్థానిక ఎంపీపీ సూది శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌తో కలిసి చల్వాయి పస్రా గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను తాసిల్దార్ రాజకుమార్ పరిశీలించారు. ఇప్పటివరకు కంటి వెలుగు కేంద్రాల పనితీరును నిర్వహణ తీరును, వస్తున్న ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వైద్య సిబ్బంది పనితీరును ప్రశంసించారు. సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాదు : జిల్లా వ్యవసాయ అధికారి

- జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్

నవతెలంగాణ-భూపాలపల్లి



చదువుకు పేదరికం అడ్డు కాదని జిల్లా వ్యవ సాయ అధికారి ఎం విజయభాస్కర్ అన్నారు. మంగ ళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజా సంక్షేమ వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం సామాజిక అంశాలు, జనరల్ నాలెడ్జ్ విష యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయభాస్కర్ ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి ముఖ్యఅతిథిగా హాజరై విజే తలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఏఓ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే గొప్ప లక్ష్యం ఎంచుకొని బాగా చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అన్నారు, అనం తరం ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు సేవానాయక్, ఉపాధ్యాయులు సురేష్ ప్రసంగించారు. విద్యార్థి దశనుండే సామాజిక సేవాభావం అలవార్చుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు ముని గాల అశోక్, కుక్కముడి కిరణ్ కుమార్, గోవిందు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా కంటి వెలుగు

నవతెలంగాణ-వెంకటాపురం

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతోంది. మంగళవారం మండల పరిధిలోని టీసీ మర్రిగూడెం, వీరాపురం గ్రామాల్లో కంటి పరీక్షల వివరాలను, బాధితులకు చేస్తున్న పరీక్షల శైలిని తహసీల్దార్ అంటి నాగరాజు స్వయంగా పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన పరీక్షల వివరాలను సేకరించారు. వీరాపురం లో 275 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 51 మందికి అద్దాలు పంపిణీ చేశారు. 63మందికి ప్రత్యేకంగా కళ్ల అద్దాలు ఆర్డర్ చేశారు. 33 మందికి కళ్ల ఆపరేషన్ అవసరం ఉంది. టీసీ మర్రిగూడెం లో ఎప్పటి వరకు 375 మంది కి కంటి పరీక్షలు నిర్వహించారు. 56 మందికి కళ్ల అద్దాలు అందించారు. 45 మందికి ప్రత్యేకంగా అద్దాలు అవసరం ఉంది. 61 మందికి ఆపరేషన్లు అవసరం ఉంది. ఈ సంధర్బంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని గ్రామంలో అందరూ ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాబు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

భూపాలపల్లి తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని భూపాలపల్లి తహసిల్దార్ మహ మ్మద్ ఇక్బాల్ సూచించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు రంగాల్లో రాణిం చాలని, శ్రద్ధతో చదివితే విజయాలు సాధిస్తారని వివరించారు. తల్లిదండ్రుల కష్టానికి తగ్గ ఫలితం విద్యార్థులు సాధించాలని సూచించారు. ఈ నూతన సంవత్సరం నిరుద్యోగులు అన్ని రంగాలలో ఉద్యోగాలు సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు.ప్రవీణ్ కుమార్, క్యాథరాజు సతీష్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, జడల రాజేశ్వరి, పంగ మహేందర్, బొల్లం తిరుపతి, తేజస్వి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యా లయంలో బాధిత ఫిర్యాదుదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం నేరుగా ఫిర్యాదులను స్వీకరించి అక్కడిక్కడే పరిష్కరిస్తున్నారు. నూతన ఎస్పీగా బాధ్యతలను చేపట్టిన ఎస్పీ మంగళవారం ఫిర్యాదు లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కిందిస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుం టే వారి ఫిర్యాదులో న్యాయం ఉంటే ప్రజలు తన వద్దకు వస్తే స్వయంగా పరిష్కరిస్తానని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వారి ఫిర్యాదులో నిజా నిజాలను తెలుసుకొని తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సామాన్య ప్రజలకు అన్యాయంగా ఇబ్బందులు కలగజేస్తే సహించబోయేది లేదని, వారి సమస్యలకు సత్వరమే పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్ర జలకు చేరువయ్యే అనేక కార్యక్రమాలను చేపడు తామన్నారు. స్వయంగా తమ సమస్యలు వినడం పట్ల బాధిత ఫిర్యాదు దారులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి సదానందం

నవతెలంగాణ-భూపాలపల్లి



లేక దూడలకు బ్రూ సెల్లోసిస్ వ్యాధి పట్ల రైతు లు అప్రమత్తంగా ఉంటూ టీకాలు వేయించాలని పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి సదానందం సూ చించారు. మంగళవారం భూపాలపల్లి మండలం లోని జంగేడు పశు వైద్యశాలలో మండల పశు వైద్యాధికారి జె తిరుపతి ఆధ్వర్యంలో 4నెలల నుండి 9 నెలల ఆడ లేగలు, దూడలకు బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ... బ్రూ సెల్లోసిస్ వ్యాధి సోకడం వల్ల రైతాంగం ఆర్థికంగా నష్టపోతుం టారని, పశువుల నుండి మనుషులకు కూడా ఈ వ్యాధి సంక్రమించి జ్వరం, వంధత్వం సోకుతుం దన్నారు. ఈ వ్యాధి వలన ఆవులు, గేదెలలో ఈసుకుపోవడం , గర్భకోశ వ్యాధులు, మగ పశు వులలో వంధ్యత్వము కలుగుతుందన్నారు. సూక్ష్మజీ వులు ద్వారా గాని, తదితర వాటి ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. వ్యాధిసోకిన పశువులలో పాల దిగుబడి తగ్గుతుందని, మేత సరిగ్గా మేయ వన్నారు. 4 నుండి 9 నెలల పెయ్య దూడలకు టీకా వేయించాలన్నారు. పశువులను గమనిస్తూ ఏదైనా రోగం కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ప్రశాంత్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



ఉద్యోగంలో చేసిన సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మహదేవపూర్

ఉద్యోగంలో చేసిన సేవలు మరువలేనివని గిరిజన ప్రాథమిక సహకార సొసైటీ బ్రాంచ్ మేనేజర్ బి హరిలాల్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం గిరిజన సహకార సంస్థ లో ఎంసిడబ్ల్యూ చిర్ర వీరమ్మ పదవీ విరమణ ఆత్మీయ సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మేనేజర్ హరిలాల్ మాట్లాడుతూ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి పదవీ విరమణ అనేది ఉంటుందని అన్నారు. 1992లో ఉద్యోగంలో ప్రవేశించిన వీరమ్మ దమ్మపేట, నర్సంపేట లలో పనిచేసి, 1996 అక్టోబర్ 24 నుంచి నేటి వరకు సుమారు 27 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఇక్కడ పని చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ పదవీ విరమణ ధ్రువీకరణ పత్రాలను మేనేజర్ హరిలాల్ వీరమ్మకు అందజేశారు. మహాదేవపూర్ జీసీసీఎస్ విశ్రాంత బ్రాంచి మేనేజర్ అనుమాండ్ల ఉపేందర్ మాట్లాడుతూ ఎంతో కాలం సమయస్ఫూర్తితో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన వీరమ్మ సేవలు అనిర్వచనీయమైనవని అన్నారు. అనంతరం వీరమ్మను శాలు వాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోదాం ఇంచార్జీలు పొట్టబత్తుల రాజేశం, నర్సింహారావు, జీసీసీఎస్ మహాదేవపూర్ బ్రాంచ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సీతు నాయక్, విశ్రాంత ఉద్యోగి తాత ఓదయ్య, సొసైటీ పరిధిలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది, డీఆర్ డిపోల సేల్స్ మెన్లు, సేల్స్ ఉమెన్లు, వీరమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



దక్షిణ భారత సైన్స్ ఎగ్జిబిషన్‌లో భూపాలపల్లి జిల్లా విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-భూపాలపల్లి

దక్షిణ భారతదేశ సైన్స్ ఫెయిర్-2023లో భూపాలపల్లి జిల్లా నుండి 3 ప్రాజెక్టులు ప్రదర్శించగా 2 ప్రాజెక్టులు స్పెషల్ బహుమతులు అందుకున్నాయి. ప్లాస్టిక్ ఇచ్చి పెట్రోల్ తీసుకో, అనే ప్రాజెక్టును ప్రదర్శించిన మాంటిస్సోరీ హై స్కూల్-భూపాలపల్లి విద్యార్థి సోనీ కష్ణ- గైడ్ టీచర్ శివకుమార్, లిఫి టెక్నాలజీ ప్రాజెక్టును ప్రదర్శించిన ఆదర్శ పాఠశాల-కాటారం విద్యార్థి యశ్వంత్ -గైడ్ టీచర్ అంకమ్మ రావుకు ప్రత్యేక బహుమతులు లభించాయి. కేరళలో నిర్వహిస్తున్న దక్షిణ భారతదేశ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు, గైడ్ టీచర్లకు మెమొంటో సర్టిఫికెట్స్ అందించారు. మంగళవారం జాతీయస్థాయిలో బహు మతులు పొందిన విద్యార్థులను, సహకరించిన గైడ్ టీచర్ల ను జిల్లా విద్యా శాఖాదికారి రామ్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి బి స్వామి అభినందించారు.

ఉత్తమ సమాజానికి గ్రంథాలయాలు తోడ్పడతాయి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఉత్తమ సమాజానికి గ్రంథాలయాలు తోడ్పడతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఉత్తమ సమాజానికి దోహదపడతాయన్నారు. గంథాలయల అభివద్ధి పన్ను పై ఆధారపడి ఉందని ఉత్తమ సమాజం కావాలి అంటే గ్రంథాలయాల పన్ను వసూలు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి టి. శ్రీలత ,జిల్లా పౌర సంబంధాల సమాచార నినిఅధికారి శ్రీధర్ , జిల్లా విద్యా శాఖ కార్యాలయ అధికారి శనిగిరపు భద్రయ్య, జిల్లా పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ హరీష్ గారు, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

రూ.2వేల కోట్లు కేటాయించాలి : శ్రీనివాసచారి

నవతెలంగాణ-కాటారం

విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2000 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. కాటారంలో మంగళ వారం శ్రీనివాసచారి మాట్లాడుతూ రాబోయే శాసనసభ సమావేశాల్లో నిధులు కేటాహిస్తూ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులు ముఖ్య పాత్ర పోషించారన్నారు. కుల వృత్తుల సామాగ్రి ప్రభుత్వం నుండి అందించాలని, ప్రతీ నిరుపేద కుటుం బానికి డబుల్ బెడ్రూం ఇల్లు, 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.5000 పెన్షన్ ఇవ్వాలని డిమండ్ చేశారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎటూర్‌నాగారం ఐటీడీఏ



జీవితం మీద విరక్తి చెంది ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. సెకండ్ ఎస్సై ఇంద్రయ్య కథనం ప్రకారం. రామన్నగూడెం గ్రామానికి చెందిన కొలిపాక రాజు(25) పురుగు మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు కొలిపాక వెంకటనర్సయ్య సుగుణ దంపతులకు ఇద్దరు సంతానం కాగా కుమార్తెకు వివాహం జరగగా కుమారుడు రాజు 10 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ వ్యవసాయ పనులు రాజు చూసుకునేవాడు. పంటకు మొగిపురుగు సోకడంతో పంట దిగుబడి రాదని మనస్థాపానికి గురై సోమవారం తాను సాగు చేస్తున్న పొలం వద్ద మందుతాగి పడిపోయాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు ఏటూరునాగారం ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. రాజుకు చిన్నతనంలోనే రోడ్డు ప్ర మాదంలోకాలు విరిగి సర్జరీ అయ్యింది. ఇదే క్రమంలో అంగవైకల్యం కలిగి ఉం డడంతో వివాహం కావడం లేదని, పెళ్లి చూపులకు వచ్చి తిరిగిపోతున్నారని రాజు తరుచూ బాధపడేవాడు. ఇటు పొలం నష్టపోయిందని, అటు తనకు వివా హం జరగడం లేదని విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు.

దొంగతనం కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-గణపురం

దొంగతనం కేసులో వ్యక్తికి 16 నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. 2001లో మండల కేంద్రానికి చెందిన బోనాల రజిత లక్ష్మీనరసింహ బంగారం షాపులో సాగర్ రావత్ దొంగతనం చేశాడన్నారు. ఈ కేసులో భూపాలపల్లి జడ్జి రామచంద్రరావు తీర్పు ఇచ్చారన్నారు. నేరస్తుడైన సాగర్ రావత్ నేపాల్ దేశానికి చెందిన అతను బంగారం షాపులో బంగారాన్ని దొంగిలించకపోయాడు ఈ క్రమంలో చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ నేతత్వంలో కొంత బంగారాన్ని రికవరీ చేసి నేరస్తున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన పేర్కొన్నారు

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







ఎంపీడీవో పల్లవికి మంత్రి కేటీఆర్ అభినందన



నవతెలంగాణ-కమలాపూర్

మంత్రి కేటీఆర్ఎంపీడీవో జి.పల్లవిని అభినందించారు. కమలాపూర్ మండలంలో సానిటేషన్, ప్లాంటేషన్, చాలా చక్కగా ఉందని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, అధికారుల పనితీరు చాలా బాగుందని ఎంపీడీవోను ప్రత్యేకంగా ఎంజేపీ స్కూల్లో అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పల్లవి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిఒక్కరి సహకారంతోనే సాధ్యమైందని మంత్రి అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

సదరం క్యాంపుకు స్లాట్ బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

దివ్యాంగులు ఫిబ్రవరి నెలలో నిర్వహించే సదరం క్యాంపుకు మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 1 గంట నుండి మీసేవ కేంద్రాలలో ఆర్థోపెడిక్, అందత్వ, మానసిక, వినికిడి లోపం గలవారు స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈనెల 8 నుండి అన్ని కేటగిరీలకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంజీఎం అధికారులు షెడ్యూల్ ప్రకటించినట్లు తెలిపారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు దివ్యాంగులు సదరమ్ స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

వీసీ కార్యాలయం ముట్టడి

ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని డిమాండ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ కేయూ వైస్ ఛాన్సలర్ కార్యాలయాన్ని విద్యార్థి సంఘాలు ముట్టడించాయి. అనంతరం ఏబీఎస్ఏఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న కానీ యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్స్ లో ఫీజులు కట్టుకొని ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ నమ్ముకొని వచ్చిన విద్యార్థులకు అధికారులు అన్యాయం చేస్తే ఎవరికీ చెప్పుకోవాలని అన్నారు

విద్యార్థులకు హాస్టల్స్ ఇచ్చేవరకు పోరాటన్ని కొనసాగిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏబీబీఆస్ ఏఫ్ నాయకులు,స్టాలిన్, వెంకటేష్ రాజ్, సాగర్, కృష్ణ నర్సింహారెడ్డి మధుగౌడ్, సాయియాదవ్, శ్రేయ, ప్రసన్న, లక్ష్మి, సుమలత, కష్ణవేణి, ఉమా, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హట్యా తండా సర్పంచ్ బాధావత్ నీలమ్మ అన్నారు. మండలం లోని గ్రామపంచాయతీలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కమల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఉప సర్పంచ్ తిరుపతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు కిషన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్నాక్స్‌కు ఎజీఎఫ్ డబ్బులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ట్రస్టు ద్వారాపర్వతగిరి మండలంలో పదవతరగతి ప్రత్యేక తరగతులు బోధించే సమయంలో ఉదయం, సాయంత్రం స్నాక్స్ కోసం ఆరూరి రమేష్ అందిస్తున్న డబ్బులను ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరావు, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, హెచ్ఎంలు, సిహెచ్ రమేష్ బాబు, ఎం డీ జలీల్, ప్రేమ్ ప్రసాద్, రాములు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

వరంగల్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.వెంకటలక్ష్మి బదిలీ కావడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పుల్లా కరుణాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జిల్లా ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గోల్కొండ సదానందం, కౌకొండ గ్రామ సర్పంచ్ మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఇంటర్ దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల దరఖాస్తుల గడువు పొడిగించడం జరిగిందని మడికొండ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల సిఓఈ ప్రిన్సిపల్, హనుమకొండ జిల్లా సమన్వయ అధికారిని డి.ఉమామహేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశానికి విద్యార్థులను దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని, దరఖాస్తు గడువును ఫిబ్రవరి 4 వరకు పొడిగించడం జరిగిందన్నారు. అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు చేసుకొని విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవలన్నారు. ఈ సిఓఈ కళాశాలలు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఐఐటి, నీట్‌లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తూ మెరుగైన ఫలితాలను అందిస్తున్నట్లు అడ్మిషన్ల కొరకు పోటీ పెరుగుతుంది అన్నారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌ఫీజు రూ.100,ప్రవేశ పరీక్ష మార్చి 5 న నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 38 సిఓఈ కళాశాలలో 1680 బాలురు, 2000 బాలికలకు సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

సేవా దృక్పథాన్ని పెంచుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట



సేవచేయడంలో తృప్తి ఉంటుందని సేవా దక్పథాన్ని ప్రతి ఒక్కరు పెంచుకోవాలని బాల వికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలథెరిసా జింగ్రాస్ అన్నారు. కాజీపేట ఫాతిమా నగర్‌నందు గల బాలవికాస ట్రైనింగ్ సెంటర్ నందు బాలవికాస ఆధ్వర్యంలో స్థానిక చిరు దాతల సమావేశం మంగళవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల తెరిస్సా హాజరై మాట్లాడుతూ బాలవికాస నిర్వహించే మహిళాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అనాథ బాలలు, జలదానం, అనాథ వృద్దులు కార్యక్రమాలకు స్థానికంగా సహాయ సహకారాలు అందించడంలో ముందుంటున్న దాతలతో సమావేశం నిర్వహించడం జరిగింది. 15వేలమంది చిరుధాతలు బాలవికాస కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. మానవతా దృక్పథంతో ప్రతిఒక్కరు సహాయాన్ని చేసే గుణాన్ని పెంపొందించుకోవాలని, సహాయంచేయాలని ఆలోచనతో ముందుకెళ్లా లన్నారు. చిన్నతనం నుండే పిల్లలకు డబ్బు విలువలను తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, కెనడా సో సంస్థ డైరెక్టర్ శోభ, మహిళాభివద్ధి సీనియర్ మేనేజర్ లత, జ్యోతి, సరళ, 60 మంది దాతలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పర్యటనలో భాగంగా కమలాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి మడికొండ నందుగల పోలీస్ ట్రైనింగ్ క్యాంపు తరలించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మడికొండ పిటిసి సెంటర్లో నాయకులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించడం జరుగుతుందన్నారు.వారితో టిపిసిసి ఓబిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐల్లయ్య గౌడ్,ఎస్కే అమర్, మహమ్మద్ అంకుస్,మేకల ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, పోగుల సంతోష్, కొండ శివ యాదవ్, క్రాంతి భరత్, బక్కతట్ల మోహన్ యాదవ్, బింగి శివ, ప్రశాంత్,మహమ్మద్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు కంటివెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి



- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు
- ఐఎంఏ హాల్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి
- సందర్శించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా జర్నలిస్టులు పనిచేస్తారని తూర్పు ఎమ్మెల్యే నన్నప నేని నరేందర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు వే ముల నాగరాజు అధ్యక్షతన మంగళవారం ఐఎంఎ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ ప్రారంభించారు. వరంగల్ జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటిఅద్దాలను అందించారు. కంటి వెలుగు కార్యక్రమానికి సందర్శనకు వచ్చిన వరంగల్ తూర్పు ఎమ్మె ల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీజర్నలిస్టు కుటుంబ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, కార్పొరేటర్ బాల్నేసురేష్, గ్రేటర్‌వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, ఉపాధ్యక్షుడు యాంసాని శ్రీనివాస్, అల్లం రాజేష్ వర్మ, సహాయ కార్యదర్శి పెద్దపల్లి వరప్రసాద్, కమటంవేణుగోపాల్, ఐఎంఏ అధ్యక్షులు వద్దిరాజు రాకేష్, డిపిఆర్‌ఓ బండిపల్లవి, టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఐజేయు (టిడబ్ల్యూజే గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టదుర్గ ప్రసాద్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆడెపు సాగర్, వరంగల్ తూర్పుజర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు జక్కుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మెరుగు రాజేంద్రప్రసాద్, తూర్పు సీనియర్ జర్నలిస్టులు, కే వెంకటేశ్వర్లు, జన్నుస్వామి, చిన్నబాబు, సదాశివుడు, బండి రవి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గణితం, సైన్స్, ఆంగ్లభాషలపై అవగాహన పెంచుకోవాలి

నిట్ వరంగల్ రిజిస్ట్రార్ ఎస్.గోవర్ధన్‌రావు

నవతెలంగాణ-కాజీపేట



విద్యార్థులు చదువులో రాణించాలంటే గణితం సైన్స్ ఆంగ్లభాషలపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నిట్ వరంగల్ రిజిస్ట్రార్ ఎస్ గోవర్ధన్ రావు అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష, భాషను సామర్థ్యం పట్ల భయాన్ని తొలగించాలని లక్ష్యంతో ఆంగ్లభాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు స్టోరీ టెల్లింగ్, స్పెల్‌విజార్ట్ పోటీలు నిర్వహి స్తుండగా పాఠశాలస్థాయి నుండి విద్యార్థులను పై చదువులో ఆంగ్లభాష ప్రాముఖ్యతను గుర్తించేలా, నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వరంగల్ హనుమకొండ జిల్లా స్థాయి స్టోరీ టెల్లింగ్ స్పెల్ విజార్ట్ పోటీలను జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ రిజిస్ట్రార్ ఎస్.గోవర్ధనరావు, హ్యుమానిటీస్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి ప్రొఫెసర్ మాధవి రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ విద్యార్థులు విదేశాలలో అన్నిరంగాల్లో ముందుంటున్నారని, ప్రపంచ స్థాయి సంస్థలను నడిపిస్తున్నారన్నారు. గణితం సైన్స్ ఆంగ్ల భాషలలో ముందున్నారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే మూడు విషయాలపై అవగాహన చేసుకోవాలన్నారు. ఆంగ్ల భాష పట్ల అభిరుచిని పెంచుకొని పోటీపరీక్షల ఆత్మస్తైరంతో ఎదుర్కో వాలని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు హన్మకొండ 56, వరంగల్ 53 మంది విద్యార్థులు హాజరు కాగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులను హైదరాబాద్ నందు ఫిబ్రవరి 13న జరిగే రాష్ట్ర స్థా యి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎల్టిఏ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిని కొమరయ్య, హనుమకొండ,వరంగల్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కొక్కుల సంపత్, వంగర లక్ష్మణ్, పివి రమణ, వంశీ మోహన్,శ్రీనివాస్, మహేందర్, సంతోష్, పద్మావతి, రోజా రాణి, కవిత, ఆనంద్, రమేష్, రాము, వాసు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలి : మేయర్



నవతెలంగాణ-వరంగల్

ప్రతిఇంటికి తాగునీటి సరఫరా క్రమం తప్పకుం డా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో బల్దియా, పబ్లిక్ హెల్త్ అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో నీటి సరఫరా, లికేజ్ లపై సర్కిళ్ల వారిగా సమీక్షించి పక్కడ్బందీగా నిర్వహించుటకు మేయర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వేసవి లో మంచినీటి సరఫరా కొరకు పటిష్ట సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ఫిల్టర్ బెడ్ల పనులు, కొత్త పైపులైన్ల మార్పు, ఇంటర్ కనెక్షన్, లికేజీలు అరికట్టడం, ఇతర నీటి సరఫరా సంబంధిత పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేసి, ఏప్రిల్ నుండి ఇబ్బం దులు లేకుండా సరఫరా చేయాలని అన్నారు. పోతన నగర్, ఓ సిటీ, పైపులైన్ పనులు వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. మహానగరం వ్యాప్తంగా బల్దియా ద్వారా జరిగే నీటి సరఫరాలో 2021 అక్టోబర్ నుండి 5952 లీకేజీలు గుర్తించి 5376 అరికట్టామని, మిగిలిన లీకేజీలు తక్షణమే అరి కట్టుటకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు.

బల్దియా ద్వారా వచ్చే మార్చి వరకు ఉత్పన్న మయ్యే లికేజ్ లను టెండర్ పూర్తి చేసినందున సంబంధిత కాంట్రాక్టర్‌చే ఎప్పటి కప్పుడు లీకేజీ లు అరికట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగంలో 570 లికే జీలు ఉండగా వాటిలో 525 అరికట్టడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న లికేజీలు వెంటనే సరి చేయలని కోరారు. ఈఎల్ఎస్ఆర్‌లలో నీటి నింపడం, నీటి సరఫరా టైమింగ్ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేస్తూ అన్ని డివిజన్‌లకు మంచి నీరు సరఫరా జరిగే విధంగా ఏఈలు నిత్యం పర్యవేక్షించా లని అన్నారు. తక్కువ నీటి ప్రెషర్ ఉన్న ప్రాంతాల్లో అంతర్గత కనెక్షన్లు, లికేజ్ కు, లోపాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ అధికారులను కోరారు. ఈ సమీక్షలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, రవి కిరణ్, సారంగం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కలగానే సొంత ఇంటి ఆశలు : తొట్టె మల్లేశం



నవతెలంగాణ-కాజీపేట

పేద ప్రజల సొంతింటి కలలు ఆశలుగా మిగిలిపోతున్నాయని కాజీపేట మండల ప్రజా సంఘాల అధ్యక్షులు తొట్టె మల్లేశం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర కమిటీపిలుపులో భాగంగా మంగళవారం కాజీపేట మండలంలో ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్, సిఐటియు, బిల్డింగ్ రంగం తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొట్టే మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సంఘాలతో ఇంటింటి సర్వే నిర్వహించి ఇండ్లు లేని ప్రజల నుంచి పేర్లు సేకరించడం జరిగింది, 20 ఏళ్ల నుండి ఇళ్ల కిరాయిలు కట్టలేక కూలీ పనులు లేక పట్టణంలో నివసించే ప్రజానీకం బడుగు బలహీన వర్గాలు అతి కష్టాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారన్నారు. సర్వేలో జూబ్లీ మార్కెట్, బాపూజీ నగర్, ప్రశాంత్ నగర్, దర్గా, ఆర్ఈసీ, తండా తదితర ఏరియాలో సర్వే చేయడం జరిగింది. పేద ప్రజల సొంతింటి కల ఆశలుగానే మిగిలిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్, ఇళ్లస్థలాలు ఉన్నవారికిరూ.5లక్షలు మంజూరుచేయాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జంపయ్య, కరుణాకర్, ప్రణయ్, ఐద్వా నాయకులు స్రవంతి, స్వర్ణలత, విజయ, కుమారి, గుగులోతు లలిత, కేవీపిఎస్ గడ్డం అశోక్, ఓరుగంటి సాంబయ్య, సిఐటియు బాబు,సాంబయ్య,వేణు,ఏసులు పాల్గొన్నారు.

కరెంటు సమస్యలు పరిష్కరించాలని ఏఈకి వినతి పత్రం

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని విద్యుత్ కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంద నాయకులు ఏఈకి కరెంటు కోతలు లేకుండా అభివృద్ధిపేరా అదనపుచార్జీలు వసూలు సమస్యపై, ఇతర కరెంటు సమస్య లు తీర్చాలని మంగళవారం వినతిపత్రం అందించారు. అనంతరం ప్రజా పంథా డివిజన్ నాయకుడు కామ్రేడ్ కందిక రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతులకు ప్రజలకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని పదేపదే ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో విపరీతమైన లో వోల్టేజ్ సమస్యతో రైతులకు సరైన కరెంటు అందక పంటలు ఎండిపోతున్నాయని కనీసం పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి ఎనిమిది గంటల కరెంటు ఇవ్వాలని, గ్రామాలలో 24 గంటల కరెంటు అందివ్వాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులపై డెవలప్మెంట్ పేరుతో ఎక్కువ చార్జీలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ మండలికి 33 వేల కోట్ల బకాయి ఉన్నది. ఈ బకాయిలను అడగలేని విద్యుత్ బోర్డు తమలోటును భర్తీ చేసుకోవడానికి ప్రజలపైన డెవలప్మెంట్ పేరుతో డబ్బులు వసూలు చేయడం సరికాదు. వెంటనే డెవలప్మెంట్ పేరా డబ్బులు వసూలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. మా ఈ డిమాండ్స్ ను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ మాడ అశోక్, డీఎల్సి నాయకుడు కామ్రేడ్ కోవడం సారంగం పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం టిబి పేషెం ట్లకు గత నెలలో ప్రారంభించిన పౌష్టికాహార పంపిణీలో భాగంగా రెండో విడుతలో భాగంగా మంగళవా రం పౌష్టికాహారము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనే జింగ్ ట్రస్టి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ టిబి రోగగ్రస్తులు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతికి రుమాలు లేదా మాస్క్ ఎప్పటికీ ధరించలని అలాగే బహిర్గత ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయరాదని సూచించారు. అలా చేయడం వలన దానిపైన ఈగలు వాలి ఇతరులు తినే ఆహార ప్రాంతంలోపై వాలిన వలన మీ జబ్బుకు ఇతరులకు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంటుందనీ, తప్పనిసరిగా పాటిస్తూ మీ ఇంట్లో ఉన్న వారిని ఇతరులకు ఈ జబ్బు ను వ్యాప్తి చెందకుండా నివారించవలసిందిగా తమ ట్రస్ట్ ప్రత్యేకంగా విన్నవిస్తు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, ప్రభాకర్, శైలజ, ప్రకాష్. శ్రీను,రమ, రోగుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఈసీ నాన్యతండా వాసులకు పట్టాలు, ఇళ్ల స్థలాలివ్వాలి

కేవీపీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-కాజీపేట



నాన్యతండా వాసులకు ఇండ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇవ్వాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అన్నారు. గ్రేటర్ వరంగల్ 61వ డివిజన్ ఫాతిమా నగర్‌లోని నాన్యతండాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై సర్వేలో భాగంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా నాన్య తం డాలో ప్రజలు ఎస్సీ,ఎస్టిలు నిట్ కు సంబంధించిన భూమిలో చిన్నచిన్న గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని నిట్ అధికారులు అట్టి భూమిని పేద ప్రజలకు వదిలి పెట్టి నిట్‌కు సంబంధించిన భూమి చుట్టూ ప్రహరీ నిర్మించారు. మున్సిపల్ అధికారులు, సీసీ రోడ్లు, కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించారన్నారు. కానీ నేటికీ నన్యాతండా వాసులకు పట్టాలు ఇవ్వలేదని,రెవెన్యూ అధికారులు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు.చిన్నచిన్న ఇల్లు సరిపోక ఇబ్బందులు పడుతూ ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాల ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు చూపించి వెంటనే ఇల్లు కట్టివ్వాలని లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ చెక్రు, భూక్య రమేష్, కల్పన, పద్మ, రవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల కోసం జాతీయ రహదారిపై బిందెలతో ధర్నా

నవతెలంగాణ-నల్లబెల్లి



నాలుగు నెలలుగా తండాకు నీరు రావడంలేదని జాతీయ రహదారిపై గిరిజన తండావాసుల ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని రుద్రగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దతండ గ్రామవాసులు మంగళవారం 365 జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. గ్రామవాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటికి అందియాలని కోట్ల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్న పెద్దతండాలో మాత్రం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అనేకసార్లు సర్పంచ్ దష్టికి తీసుకెళ్లిన మాతండాకు నీటిని అందించలేక పోవడంతో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా ధర్నా వద్దకు చేరుకున్న సర్పంచ్, వైస్ ఎంపీపీ ధర్నాను విరమించాలని, నీటి సమస్యలు పరిష్కరిస్తామంటూ చెప్పడంతో తండావాసులు ఇన్ని రోజులు ఎటుపోయారంటూ మండిపడ్డారు. తండాలోఆరు చేతిపంపులు ఉన్నప్పటికీ ఒక్కచేతి పంపు కూడా రిపేర్ చేయించలేదంటూ నిలదీశారు. మిషన్ భగీరథ నీటిచుక్క రాదు, ఒక్క చేతిబోర్ పంపు కూడా పనిచేయదు వ్యవసాయ బావుల వద్ద నుండి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. కాగా ధర్నా వద్దకు పోలీసులు చేరుకొని నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. మా తండా గ్రామ ప్రజలకు నీటిని అందించకుంటే ఓట్ల కోసం వచ్చిన నాయకులకు ఓటుతోనే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఆటోల్లో పరిమితిని మించి తరలించవద్దు

సనవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఏఎస్ఐ వెంకటొరెడ్డి, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియమాల గురించి, ప్యాసింజర్ ఆటోలలో పరిమితిని మించి తీసుకెళ్లద్దని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, త్రిబుల్ రైడ్ చేయకూడదు, యువత ఓవర్ స్పీడ్‌లో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆటో ప్యాసింజర్లు పరిమితికి మించి ఆటోలలో ఎక్కించవద్దని స్థానిక ఆటో డ్రైవర్లకు సూచించారు. మండల కేంద్రంలో నూతన రహదారులు ఏర్పడినప్పటికీ వాహనదారులు ఓవర్ స్పీడ్‌గా వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ రడ్డు భద్రత పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని వాహనదారులకు, ప్రయాణికులకు సూచించారు. సైబర్‌నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తుల నుండి ఫోన్ వచ్చిన ఓటీపీలు చెప్పమని మెస్సేజ్‌లు వచ్చినా స్పందించకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ వేణు, ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయిలో సెయింట్ గాబ్రియల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట ఫాతిమా నగర్ నందుగల సెయింట్ గాబ్రియల్ పాఠశాల విద్యార్థులు రోహిత్ సాగర్, శైలేష్, సాత్విక్‌లు ఇటీవల ఐఐటి మద్రాస్ లో జరిగిన శాస్త్ర స్పార్క్ క్విజ్, ప్రజెంటేషన్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిబహుమతులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా ర్థులను హెచ్ఎం బ్రదర్ అరుణ్‌ప్రకాష్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ ఏదైనా విజయం గ్యాబ్రియల్ విద్యాసంస్థ విద్యార్థులు ముందుంటున్నారని, జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో దేశం నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో బహుమతులు అందుకోవడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం విద్యార్థులను పోటీకి సిద్ధం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4 మహబూబాబాద్, జనగామ
బుధవారం 1 ఫిబ్రవరి 2023

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెరికల్చర్ సబ్జెక్టు బోధించడానికి అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బానోతు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెరికల్చర్‌లో పీజీ చేసిన అభ్యర్థులు అర్హులు అన్నారు. సెరికల్చర్ లేనియెడల ఎమ్మెస్సీ జువాలజీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బోధన అనుభవం, సెట్, నెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన ఉదయం 10గంటల నుంచి కళాశాలలో ఇంటర్వ్యూలు, డెమో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 3వ తేదీ ఉదయం 10 గంటలలోపు దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని సూచించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ బానోతు రెడ్డి కోరారు.



సీపీఐ నియోజకవర్గ ఎన్నికల కార్యదర్శిగా జువారి రమేష్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని ముగ్దుస్‌తండా గ్రామ పంచాయతీలోని హౌస్ల తండాకు చెందిన జువారి రమేష్‌ను సిపిఐ పార్టీ నియోజకవర్గ ఎన్నికల కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నుకున్న ఏడు మండలాల కార్యదర్శులకు, నియోజకవర్గ ప్రజానీకానికి పేరు పేరునా విప్లవాది వందనాలు తెలియ జేస్తున్నానని రమేష్ తెలిపారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన కార్యకర్తలకు సానుభూతి పరులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీడీ చార్జీల వసూలు అక్రమం : సీపీఐ







నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర విద్యుత్ మండలి లోటు భర్తీ చేసుకోవాలనే సాకుతో ప్రజలపై అదనపు భారాల మోపటం సరికాదని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తొర్రూర్‌లోని డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2,500 కోట్ల లోటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వసూలు చేసుకోలేక వినియోగదారులపై మోపటం బోర్డు అసమర్ధతకు నిదర్శనం అని అన్నారు. ప్రజలు రకరకాల పేర్లతో ఇప్పటికే ఆర్థిక భారాలలో, అనేక అవస్థలు పడుతుంటే అవి తీర్చాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత మరిచిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరోవైపు మూలిగే నక్క మీద తాటికాయబడ్డ చందంగా అభివృద్ధి పేరుతో అదనపు కరెంటు బిల్లులు మరో భారంగా మారాయన్నారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతున్న కేసీఆర్ ఆచరణలో ఎండుతున్న పంటలను క్షేత్రస్థాయిలో చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర విద్యుత్ మండలకి ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఉద్యోగుల జీతాలు, రైతుబంధు, దళిత బంధు తదితర సంక్షేమ పథకాలకు డబ్బులు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్రం మారిందని ఆరోపించారు. తెలంగాణ సమస్యలు గాలికి వదిలిన కేసీఆర్ బీఆర్ఎస్ పేరుతో దేశవ్యాప్తంగా మార్పు తీసుకొస్తానని తెలంగాణప్రజలను, దేశంలోని ప్రజానీకాన్ని మోసం చేస్తూ కాలం వెళ్ళ బుచ్చడం తప్ప మరో ప్రయోజనం ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకన్న, భీమానరసయ్య, సాయిలు, వెంకన్న, యాకమ్మ, వెంకటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

గంగారం : రాష్ట్ర విద్యుత్ మండలి లోటు భర్తీ చేసుకోవాలనే పేరుతో ప్రజలపై అదనపు భారాల మోపటం సరికాదని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా గంగారం, కొత్తగూడెం మండలాల కార్యదర్శి పూణెం ప్రభాకర్ అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం గంగారం సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మల్లయ్య, సురేష్, బిక్షం, సమ్మయ్య, వెంకన్న, లక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా దాని అనుబంధ రైతు సంఘాల సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజనల్ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారుల మీద ఏసీడీ పేరుతో అదనపు విద్యుత్ భారాన్ని మోపిందన్నారు. విద్యుత్ ఛార్జీలను ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి చేసేది మరొకటి లాగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందిస్తామని, చెప్పి కోతలు అనేవి లేకుండా చేస్తామని దానిని అమలుకు పూనుకోవడం లేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో విపరీతమైన కరెంటు కోతలు విధిస్తూ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో ప్రజలకు 24 గంటల నాణ్యమైన కరెంటును ప్రజలకు సరఫరా చేయాలండి డిమాండ్ చేశారు. కరెంటు కోతలను ఎత్తివేయాలని వ్యవసాయ రైతులకు 24గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఏసిడి పేరుతో ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం, సిపిఐఎంఎల్ ప్రజాపదా సబ్ డివిజన్ నాయకులు, జక్కుల యాకయ్య, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య, గుర్రం పూర్ణ, భక్తుల కష్ణ, గుట్టయ్య, గణేష్, సోమిరెడ్డి, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సెల్‌ఫోన్‌కు బానిస కావొద్దు : సీఐ

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

విద్యార్థులు సెల్ ఫోన్‌కు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని సీఐ వై.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెల్ ఫోన్ వాడకం, అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సిస్టర్ హెలిన్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌కు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీవోఎలను సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించాలి



నవతెలంగాణ-చిన్నగూడూరు

వీవోఎలను సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని వీవోఏల రాష్ట్ర అధ్యక్షురాలు మారిపల్లి మాధవి ఆధ్వర్యంలో మంగళవారం ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించే విధంగా బాధ్యతలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం రూ.3900 గౌరవ వేతనం ఇస్తుందని, పెరిగిన నిత్యవసర ధరల కారణంగా కుటుంబ పోషణకు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గౌరవేతనం రూ.15 వేలుపెంచాలని, రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అందరికీ ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుభద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్, డోర్నకల్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు నిరంజన్, వెంకన్న, చంద్రకళ, ఉపేంద్ర, గంధసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా పనిచేస్తున్న తొర్రూర్ లయన్స్ క్లబ్



రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న

నవతెలంగాణ-తొర్రూరు

పేద ప్రజల సేవే లక్ష్యంగా తొర్రూరు లైన్స్ క్లబ్ పనిచేస్తుందని క్లబ్ రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో నరహరి సుధాకర్ రెడ్డి సౌజన్యంతో పండ్లు అమ్ముకునే వారికి, చెప్పులు కుట్టుకునే వారికి షెటర్లు,గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తొర్రూర్ వారు నిరుపేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందారని, ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జిల్లా మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, రిజియన్ సెక్రెటరీ దామెర సరేష్, క్లబ్ అధ్యక్షులు మాదారపు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నాళ్ళ కష్ణమూర్తి, పూర్వపు అధ్యక్షులు తమ్మెర విశ్వశ్వర్ రావు, తమ్మెర వీరభద్రరావు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

మండల వీఆర్ఏల జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసరావు



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర విఆర్ఏలకు ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదని వీఆర్ఏ జేఏసీ సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఇటీవల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 80 రోజులు నిరవధిక సమ్మె నిర్వహించామని గుర్తు చేశారు. సంఘం నాయకులను పలుమార్లు రాష్ట్ర మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చలకు పిలిచి ఉత్తర్వులు ఇస్తూ పే స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వారి హామీ మేరకు సమ్మె విరమింప చేశామన్నారు. సమ్మె విరమించి 100 రోజులు అయినప్పటికీ నేటికీ ఎలాంటి ఉత్తర్వులు విడుదల చేయలేదన్నారు. కావున రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఫిబ్రవరి 1, 2 తేదీలలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మౌన దీక్ష చేపట్టడం జరుగుతుందని, వీఆర్ఏ జేఏసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సందీప్, మురళి, సతీష్, శ్రావణ్, కుమార్, ప్రవీణ్, నర్మద, వనిత, శిరీష, రాంబాబు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆవిష్కరించారు. మంగళవారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతామహాలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్ అండ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం సూపరింటెండెంట్ ఆబీద్‌కు వినతిపత్రం అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా వర్తింప చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి ఐడెంటిటీ కార్డు ఇవ్వాలని, ఫోన్ బిల్లు, పెట్రోల్ అలవెన్సులు ఇవ్వాలని, పండుగ సెలవులు, పండగ బోనస్, వారాంతపు సెలవులు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కార్మికులతో ప్రభుత్వం కాంట్రాక్టర్లు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే మిషన్ భగీరథ స్కీంను నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చెన్నబోయిన వీరేందర్, షేక్ సైదులు, గంగరబోయిన రఘు, పెరుమండ్ల ప్రతాప్, పైండ్ల రాధాకృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన భోజనం అందించాలి

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఆర్‌సీవో కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఉన్న అన్ని గిరిజన గురుకులల్లో, డిగ్రీ గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోతో సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మానుకోట ఆర్‌సిఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడారు.జిల్లాలోని ఓ డిగ్రీ గురుకులంలో నాసరికమైన భోజనం పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి ఒక లక్ష 20 వేలు ఖర్చు పెడుతుంటే, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా దళారులకు కుమ్మక్కై నాసరికమైన భోజనం అందిస్తున్నారని, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గురుకులాల్లో మేస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు.డివిజన్‌కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మెనూ పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవలన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలన్నారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి, పట్టణ నాయకులు ఉపేందర్, నితిన్, వినోద్, చంటి, రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పదిమంది బాల బాలికలకు మా ఇల్లు ఆశ్రమం జఫర్‌గడ్ వారు విజిఎస్ పబ్లికేషన్స్ వారి స్టడీ మెటీరియల్ అందజేశారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మా ఇల్లు ఆశ్రమం జఫర్‌గడ్ వ్యవస్థాపకులు ఇన్నారెడ్డి ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పదవతరగతి వార్షిక పరీక్షల్లో మంచి జీపిఎ సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఇన్నారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, అనిల్, వేణు, విజయశ్రీ, సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమా, సంఘ సేవకులు పల్లె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం చేస్తూ వారు తీసుకునే రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించే విధంగా బాధ్యతలు వహిస్తూ ప్రభుత్వ పథకాలను మహిళలకు చేరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మారిపల్లి మాధవిలి మాట్లాడుతూ వివోఏల సమస్యల పైన శాసనసభలో రాబోయే బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కనీస వేతనం 15,000 ఉండే విధంగా వివోఏలకు ఆరోగ్య భీమా, మరణిస్తే 10 లక్షల బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలల కమిటీ వారు జిల్లా కోశాధికారి వసంత, జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకట లక్ష్మి, జిల్లా కార్యదర్శి కళావతి కేసముద్రం మండల అధ్యక్షురాలు సునీత, లక్ష్మి, శ్రీనివాస్, అనసూర్య, రజిత, లావణ్య స్వాతి, కవిత, మైబు, రవి, సంధ్య, సునీత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





పంట పొలాల్లో రైస్ మిల్లు నిర్మించొద్దు

నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతులు పండించే పంట పొలాల వద్ద రైస్ మిల్లు నిర్మించొద్దని రైతు తాటికాయల రాజేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తిమ్మాపూర్ శివారులో గల వ్యవసాయ భూముల వద్ద రైస్ మిల్ నిర్మిస్తున్న యజమానులకు మిల్లు నిర్మించవద్దని మంగళవారం రైతులు ఆందోళన చేశారు. రైతుల పంట పొలాలకు రైస్ మిల్లు నిర్మించడం వల్ల రైస్ మిల్లు నుండి వచ్చే దుమ్ము ధూళి పంటల పై పడి పంటలు నాశనం అయ్యే పరిస్థితిలో ఏర్పడతాయన్నారు. దళిత కుటుంబాలు భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, రైస్ మిల్ యజమానులు వాళ్ళ వ్యాపారం కోసం దళితుల భూములే దొరికాయా..? అని ప్రశ్నించారు. రైస్‌మిల్ నిర్మాణం ఆపకపోతే దళిత సంఘాలను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అతి తక్కువ స్థలంలో నిర్మిస్తున్న రైస్‌మిల్లు వలన దుమ్ము, ధూళి, ఉనుకతో దళితుల పంటపొలాలు నాశనమై తరతరాలుగా అ భూమినే నమ్ముకొని బతుకుతున్న దళితుల బతుకులు ఆగమై రోడ్డునపడే పరిస్థితి వస్తుందన్నారు. మిల్లు నిర్మించడం వెంటనే మానుకోవాలని రైతు దళిత కుటుంబాలు కోరారు.

ఏఐకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో అఖిల భారత కిసాన్ సభ క్యాలెండర్ ఆవిష్కరించినట్లు ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల పుల్లయ్య కార్యదర్శి భూక్య బిక్షపతి తెలిపారు. రైతుకార్మికులతో మంగళవారం సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించే దిశగా వెళ్లాలన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని నేటి వరకు చేయకపోవడం రైతులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, విత్తనాలు, మందు బస్తాలు తదితర వసతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘ నాయకులు పెరుమండ్ల తిలక్, బాణాల యాకయ్య, రామరాజు, సతీష్, తోటనరసయ్యవేల్పుల ఉపేందర్, బోడ వాళ్య, బోడ మంగ్య తదితరులు పాల్గొన్నారు.

పీఎంఈజీపీపై అవగాహన కల్పించాలి : డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపించుకుని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పీఎంఈజీపీ)పై స్వయం సహాయక సంఘాల్లో అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ గూడూరి రాంరెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారి కె.రమేష్ సూచించారు. మంగళవారం నియోజకవర్గంలోని రైతు వేదిక భవనంలో ఖాదీ, గ్రామీణ పరిశీలన కమీషన్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్, చిల్పూర్ మండలాల మహిళా స్వయం సహాయక సంఘాల నాయకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సూక్ష్మ తరహా పరిశ్రమలతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడానికి పీఎంఈజీపీ ఉపయోగపడుతుందన్నారు.ఆన్‌లైన్‌లో నమోదు, ఏలాంటి పథకాలు,ఎంతవరకూ రుణం పొందవచ్చునసే అంశాలపై వివరించారు. బ్యాంకు అనుసంధానంతో కల్గిన ఈ పథకానికి గతంలో ఏదేని సబ్సిడీ పొందిన వారికి వర్తించదని అన్నారు. 8వతరగతి చదివి 18ఏండ్ల పైబడిన వారు స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. సంప్రదాయ వృత్తి పనివారు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసే విధంగా ప్రోత్సహకాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా మలిచేందుకు దోహదపడుతుందన్నారు. ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలను ఉదాహరణగా చూపి మిగిలిన సంఘాలను చైతన్యపరచాలని సూచించారు. సేవా రంగంలో గరిష్టంగా రూ.20 లక్షలు, ఉత్పత్తి తయారీ రంగంలో గరిష్టంగా రూ.50 లక్షల వరకు యూనిట్లు స్థాపించవచ్చునని, అయితే సేవా రంగంలో రూ.5 లక్షల లోపు, తయారీ రంగంలో రూ.10 లక్షల లోపు యూనిట్లకు ఎటువంటి గ్యారెంటీలు అవసరం లేకుండా బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఉందన్నారు. బ్యాంకు ఖాతాలను సజావుగా నిర్వర్తించే వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ, ఏపీడీ నూరొద్దీన్, ఎంపీడీఓ క్రిష్ణ, కేజీవీజి రీజనల్ అధికారి అశోక్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ నోడల్ అధికారి రాజేష్, డీఐఎం శ్రీధర్, బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి రవీందర్, ఏపీఎం కవిత, మహిళా సంఘాల నాయకులు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.





స్వరాష్ట్రంలో పండగలకు ప్రత్యేక గుర్తింపు

జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్వరాష్ట్రంలో పండగలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం తన స్వగ్రామమైన చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ దేవతలకు పట్నాలు సమర్పించే తరుణంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతల దైవదీవెనలతో పాటు, మీ అండదండలు మాకు ఉండాలని అన్నారు. గ్రామ ప్రజలనుచల్లగా చూడాలని, ఆ దైవ దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారేపల్లి తిరుమల, క్రిష్ణా మోహన్ రెడ్డి, ఎంపిటిసి మారేపల్లి లలితా దేవి, శ్యాం కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్ యాదవ్, కుల పెద్దలు కన్నెబోయిన కొమురయ్య,గట్టయ్య, కిష్టయ్య, శ్రీశైలం, సారయ్య, వీరస్వామి, యువనాయకులు ఎడ్ల ప్రశాంత్, శ్రీను, ప్రశాంత్, రాజు, శ్రీకాంత్, నరేష్, చిరంజీవి, సందీప్, సంపత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యపురంలో చోరీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం గ్రామంలో చోరీ జరిగింది. బాధితుడు గట్టు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ వివరాలు వెల్లడించారు. సోమవారం రమేష్ తన కూతురుని వరంగల్ దింపడానికి వెళ్లగా రమేష్ భార్య సరస్వతి వ్యవసాయ పనులకు వెళ్ళగా ఎవరు లేని సమయంలో తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న 40 వేల రూపాయలు, గోల్డ్ ఆభరణాలు 16 గ్రాములు, పట్టీలు దొంగలించికెళ్లారని, వీటి విలువ లక్ష రూపాయల మేరకు ఉంటుందని రమేష్ ఫిర్యాదు చేశారు. మంగళవారం సంఘటన స్థలాన్ని క్లూస్ టీం, ఎస్ఐ సతీష్ పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్సీ బాలికల నూతన హాస్టల్ భవనం నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్



నవతెలంగాణ-కురవి

దళితుల పక్షపాతి అని చెప్పుకొనే తెలంగాణ ప్రభుత్వం దళిత బాలికలకు సొంత హాస్టల్ భవన సౌకర్యం కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు ఎద్దేవా చే శాడు.ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ చందర్‌రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కురివి మండలంలో ఇప్పటివరకు ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం లేక అద్దె భవనం పెంకుటి ఇళ్లల్లో హాస్టల్ నిర్వహణ వలన విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బాలికల హాస్టల్‌కి నూతన భవనాన్ని నిర్మించి ఇవ్వాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతి బసు, కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, మండల నాయకులు మౌలానా, శశి, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కురవి

ఫిబ్రవరి 18న కురవిలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర, కళ్యాణం ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంగళవారం కురవి దేవాలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగమయ్య దేవాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో జాతర పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర పనులలో ఎటువంటి జాప్యం జరుగవద్దని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీపీ గుగులోతు పద్మావతి రవి నాయక్, ఆర్టీవో కొమురయ్య, ఆలయ చైర్మన్ బాదావత్ రామునాయక్, ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, స్థానిక సర్పంచ్ నూతక్కి, పద్మా నర్సింహారావు, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ ఇమ్మానియెల్, ఎంపీడీఓ సరస్వతి,సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి, బెడద వీరన్న, మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, పెద్ది వెంకన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న కోటను పునరుద్ధించాలి

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



నవతెలంగాణ-రఘునాథపల్లి

బహుజన పోరాటాల వీరుడు మొగలాయి సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. రఘునాథపల్లి మండలం కిలాషాపురం గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన కోటను బిజెపి రాష్ట్ర నాయకులు సుధగాను హరిశంకర్ గౌడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైతాళికులను, వీరులను కన్న గడ్డ తెలంగాణ అని, పాపన్న కోటను రక్షించ కావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పాపన్నను స్ఫూర్తిగా తీసుకొని ప్రతీఒక్కరు బహుజన రాజ్యాధికారం కోసం ముందుకు వెళ్లాలన్నారు. పాపన్న పేరు చిరస్థాయిగా ఉండేందు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. అంతకుముందు బస్టాండ్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వంగ రాములు, దొమ్మాట రాజు, మాజీ సర్పంచ్ దూడల యాదగిరి, బండమీది వెంకన్న, గడ్డం అంజయ్య, మీసాల రాజయ్య, నాసగోని పరశురాములు, మేడిపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండోలో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 29 వరకు ఘట్కేసర్‌లో నిర్వహించిన తైక్వాండో సబ్ జూనియర్ విభాగంలో వివేకవర్ధిని విద్యార్థులు కుమ్మరి ఉపేక్ష, బెల్లంకొండ నిహాన పటేల్ కాంస్య పథకాలను పొందినట్లు యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను పోటీలకు తీర్చిదిద్దిన కోచ్ కే.రమేష్, పిడి అనితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయం చేశాకే కూల్చివేతలు చేపట్టాలి

ఎమ్మెల్యే చల్లా స్వార్థం కోసమే రోడ్డు విస్తరణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డువెడల్పులో ఇండ్లు,ఇంటి స్థలాలు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేశాకే కూల్చివేతలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మంగళవారం మున్సిపల్ అధికారులు 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంటలోని జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్‌వాల్ కూల్చివేయడన్ని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్, 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, గొర్రెకుంట గ్రామ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్, తదితరులు మాట్లాడుతూ రోడ్డువిస్తరణలో 36మంది దళిత కుటుంబాలు ఇండ్లు, ఇంటి స్థలాలు కోల్పోతున్నారని ముందుగా వీరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 32పిట్ల రోడ్డు ఉందని ఈ దారిగుండా ఎలాంటి భారీ వాహనాలు వెళ్లేది లేదని తెలిపారు. ఈ ప్రాంతంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి 100 ఎకరాలభూమి ఉందని, అదేవిధంగా చల్ల రఘు పతిరెడ్డికి అక్రమ డాంబర్ ప్లాంటు, రెడీమిక్స్, పైపుల కంపెనీలు ఉన్నందున కేవలం వారి స్వార్థం కోసమే రోడ్డు వెడల్పు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రోడ్డువిస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ చౌరస్తా జయలక్ష్మి హాస్పిటల్ నుండి పెద్ద మోరి వరకు డ్రైనేజీ నిండి ఇళ్లకు మురికి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు చిలువేరు మహేష్ అన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిడిపి నాయకులు మంగళవారం డ్రైనేజీని పరిశీలించడం జరిగింది. అనంతరం మహేష్ మాట్లాడుతూ జయలక్ష్మి హాస్పిటల్ నుండి పెద్ద మోరి వరకు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందని, పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు.స్థానిక ప్రజలు సమస్య పరిష్కారం కొరకు తమకు తెలుపగా డ్రైనేజీని పరిశీలించి తక్షణమే సానిటరీ ఇన్స్పెక్టర్ను పిలిపించిపరిస్థితిని వివరించి జెసిబి సహాయంతో తాత్కాలికంగా మోరిని శుభ్రం చేయించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందిగా మారిన డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

పశువుల పెంపకం దారులు, రైతులు తమ పశువులను బ్రూసెల్లోసిస్ (ఈచుడు రోగం, అబార్షన్) అనే వ్యాధి నుంచి కాపాడుకొనుటకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేస్తున్న టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో మంగళవారం సిబ్బందితో కలిసి లేగ దూడలకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధి నివారణ టీకాలు 4-8 నెలల వయసు కలిగిన లేగ దూడలకు ఇచ్చినట్లయితే జీవితకాలం ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటాయన్నారు. ఈ వ్యాధి సోకితే పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని, మేత మేయవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ మౌనిక రవికిరణ్, వి ఎల్ వో రమేష్ బాబు, జెవిఓ సారంగం, విఏ సదానందం రైతులు పాల్గొన్నారు.

మన ఊరు-మనబడి పనులు పరిశీలన

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు ఆధ్వర్యంలో నడికూడలోని ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్, టాయిలెట్స్, క్రీడా ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టగా వాటిని మంగళవారం స్పెషల్ ఆఫీసర్ వెంకట నారాయణ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పట్టాభి, కార్యదర్శి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు ఏర్పాటు

నవతెలంగాణ-సుబేదారి

ఫిబ్రవరి 8న సదరం క్యాంపులు అన్ని క్యాటగిరీలకు నిర్వహించుటకు యంజియం, ఏఆర్ఇహెచ్ అధికారులు షెడ్యూలు విడుదల చేశారని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్ తెలిపినారు. దివ్యాంగులు ఈ నెల1న మధ్యాహ్నం 1 గంటలకు ఆర్థోపెడిక్, అంధత్వం, మానసిక, వినికిడి లోపము గల వారు మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి : డీటీఎఫ్



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 2న యూఎస్‌పీసీ ధర్నాను విజయవంతం చేయాలని మంగళవారం హనుమకొండ లోని తమ కార్యాలయంలో డీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాస్, టి.సుదర్శనం కోరారు. జెడ్పీహెచ్‌ఎస్ కోటగిరి, నిజాంబాద్ జిల్లాలో పనిచేయుచున్న మల్లికార్జున అనే ఉపాధ్యాయుని పై జరిగిన దాడికి నిరసనగా మూడో కార్యక్రమంగా ఈనెల 2న ఉదయం10 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ ఎదుట ధర్నాను చేస్తుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్యంగా మల్లికార్జున్ ఉపాధ్యాయునిపై అక్రమంగా మోపిన కేసులను బేశరతుగా ఉపసంహరించుకోవాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయులకు తరగతిగదిలో స్వేచ్ఛగా పాఠాలు బోధించే పరిస్థితులు ఉండాల ని కోరుకుంటున్నట్లు తెలిపారు.అత్యంత ప్రాధాన్యమైన అంశంగా తీసుకొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ పక్షాన కోరుతున్నదని అన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-శాయంపేట

యువకులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు రూ.6వేల విలువైన బ్యాట్లను మంగళవారం సర్పంచ్ ప్రసాద్ అందజేశారు.

నేటి నుండి పాఠశాలల్లో తెలుగు, హిందీ బోధన బంద్

నవతెలంగాణ-సుబేదారి

నేటి నుండి ఉన్నత పాఠశాలలో తెలుగు హిందీ బోధన బంద్ అని రాష్ట్ర పండిత జేఏసీ పిలుపునిచ్చారని ఉపాధ్యాయులు చక తెలిపారు. బుధవారం నుంచి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో గ్రేడ్ 2 గా పనిచేస్తున్న భాషా పండితులు తెలుగు హిందీ ఉర్దూ బోధనను నిలిపివేస్తున్నట్లు ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భాషా పండితులు మాట్లాడుతూ 20 ఏళ్లుగా భాషా పండితులు ప్రమోషన్లు లేక పదవీవిరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీఎం హామీ మేరకు భాషా పండితులకు పీఈటీలకు ఇదే షెడ్యూల్లో ప్రమోషన్లు కల్పించాలని వారు కోరుతున్నారు.

దళిత గిరిజన చట్టాలతో డైరీ అభినందనీయం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



నవతెలంగాణ-వరంగల్

సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగాసామాజికంగా ప్రజలంద రూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందు కు పోతుందని, కేవీపీఎస్ దళిత,గిరిజన చట్టాలతో డైరీ , క్యాలెండర్ తీసుకరావడం అభినందనీయమ ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేవీపీఎస్ -2023 డైరీ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపి మాట్లాడుతూ దళిత గిరిజన చట్టాల పౌర సమాచార హక్కులను, దేశం కోసం అహర్నిశలు పాటుపడిన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేసిన మహానుభావుల జీవిత చరిత్రను సంక్షిప్తంగా పొందుపరచడం దళిత గిరిజనులకు ప్రభుత్వం అందుబాటులో ఉంచే చట్టాలను జీవో కాపీలను సైతం ఇందులో పొందుపరచడం, ఒక సంక్షిప్త సమాచార దర్శినిగా కెవిపిఎస్ డైరీ ఉపయోగపడుతుందని అభినందించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామిక హక్కులు అనేకం మన దేశ రాజ్యాంగం కల్పించిందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కెవిపిఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. ఒకగొప్ప సిద్ధాంతం స్పష్టమైన కార్యాచరణతో కెవిపిఎస్ అనేక విజయాల సాధించిందన్నారు. సామాజిక అనిచివేతకు ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కెవిపిఎస్ నిర్మించే అన్ని పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగితే ఉద్యమిస్తున్నటు వంటి యువతరం మనువాదం ద్వారా మన రాజ్యాంగా నికి పొంచి ఉన్న ప్రమాదం పైన సంఘటిత ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలన్నారు. గత 15 ఏళ్లుగా కెవిపిఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు.డైరీఆవిష్కరణ కార్యక్రమంలో కేవిపిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ ఆనంద్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉసిల్ల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఆవులఉదయ్,మైదం సంజీవ హరినాథ్, వి.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన కుడా చైర్మన్



నవతెలంగాణ-హనుమకొండ

హన్మకొండ జిల్లాలో పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామా రావు ని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కమలాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి, శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు పూల మొక్కను అందించి సాదరస్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా కుడా నిధులతో వరంగల్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా రూ.1.30 కోట్ల లక్షల రూపాయల కుడా నిధులతో నిర్మించనున్న పలు పనులకు శంకుస్థాపన చేసినట్లు కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు.

వాటిలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.50 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కోసం 30 లక్షలు, పద్మశాలి కమ్యూనిటీ హాల్ కోసం రూ.20 లక్షలు, మార్కండేయ గుడి నిర్మాణం కోసం రూ.30 లక్షలు ఖర్చు చేయనున్నట్లు ఆయన వివరించారు. పనులను సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మట్టెవాడ

గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కాజీపేట వెంకటరమణ హెచ్చరించారు. డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం వైద్య ఆరోగ్యశాఖ కార్యా లయం లో మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగింది ఈ స మావేశాన్ని ఉద్దేశించి ఆ యన మాట్లాడుతూ గర్భ స్థలింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని దీన్ని ఎవరు ఉల్లంఘించినా పిసిపిఎన్ డి టి చట్ట ప్రకారం శిక్షార్హులన్నారు. ఆడపిల్లలను పుట్టనివ్వడంతో పాటు ఎదగనివ్వాలని వారి అభివద్ధికి దోహదపడాలని సూచించారు.
గర్భిణి స్త్రీలకు స్కానింగ్ నిర్వహించిన వివరాలను స్కానింగ్ సెంటర్లో ప్రతినెల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రికార్డులను అందించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ చేయడంతో పాటు గర్భాలను తొలగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిశరాములు మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల అవగాహన ప్రజల్లో కల్పించి లింగ నిష్పత్తిని పెంచే అవకాశంలో స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవాలని సూచించారు.
స్కానింగ్ సెంటర్ల గైనకాలజిస్టులకు రేడియాలజిస్టులకు నిర్ధారణపై అవగాహన శిక్షణతో పాటు సలహాలు ఇస్తే బాగుంటుందని సికేఎం ఆసుపత్రి గైనకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ బి.కవిత, కార్యక్రమం సూచించారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్‌గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, లీగల్ అడ్వైజరీ రేవతి దేవి, అనిల్‌కుమార్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా అర్చక సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

కమలాపూర్ మండలం గూడూరు శివారు మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణిలతో కలిసి అర్చక సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్‌కి బ్రాహ్మణులతో అర్చకులతో అను బందం ఉండడానికి తెలంగాణ ఉద్యమాన్ని కూడా చండీయాగంతో ప్రారంభించారని తెలిపారు. సబ్బండవర్గాల సంక్షేమానికిన్యాయం చేస్తున్నారని తెలిపారు. 21 కులాల అర్చక వ్యవస్థను దేవాలయాల ఉద్యోగాలకు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలోనే దేవాలయాల అభివృద్ధి, అర్చక, బ్రాహ్మణుల అభివృద్ధి జరుగుతుందన్నారు. అర్చక వ్యవస్థను కాపాడి ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక జేఏసీ రాష్ట్ర చైర్మెన్ గంగు ఉపేంద్రశర్మ అర్చక సంఘం ప్రతినిధులు బి.ప్రణవ్, భరత్‌కుమార్, జంగమ రమేష్, శ్రీనివాస్, మఠం రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జోన్ చైర్మన్‌గా లయన్ మోత్కూరు వెంకట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉత్తమ జోన్ చైర్మన్‌గా లయన్ మోత్కూరు వెంకట్‌కు లభించింది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ 6వ రీజియన్ ప్రాంతీయ సదస్సు సింగిడి సింహ సమ్మేళనం పేర రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఉషామార్త అధ్యక్షతన చింతగట్టు కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సదస్సులో రిజియన్‌లో 8 క్లబ్బులు పాల్గొని తాము చేసిన సేవా కార్యక్రమాలను బ్యానర్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు నిర్వహించిన క్లబ్బుల బాధ్యులకు రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఉషామార్త అవార్డులను అందజేశారు. రెండవ జోన్, జోన్ చైర్మెన్‌గా విశేష సేవలందించిన లయన్ మోత్కూరు వెంకటరామారావు ఉత్తమ జోన్ చైర్మన్‌గా అవార్డు అందుకున్నారు. అట్లే లయన్స్ జిల్లాలో పేరెన్నిక గన్న లయన్స్ క్లబ్ భీమారంకు అనేక విభాగాలలో అవార్డులు లభించాయి. ఉత్తమ అధ్యక్షులుగా లయన్ సీహెచ్.రాజారాం, ఉత్తమ కార్యదర్శిగా లయన్ టి.అశోక్, కమిటెడ్ కోశాధాకారిగా లయన్ డి.ప్రసాదరావు, లయన్ మోత్కూరు మనోహర్ రావు, పొలసాని రవీందర్ రావు, ఉత్తమ లియోగ మూల హర్షిత, అట్లే క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు సంబంధించి క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ఎన్విరాన్మెంట్, ఐ స్క్రీనింగ్, హెల్త్ క్యాంప్స్, పీస్ పోస్టర్, బ్లడ్ డొనేషన్, బెస్ట్ బ్యానర్ ప్రజంటేషన్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, బెస్ట్ డ్రస్డ్ లయన్, బెస్ట్ డ్రెస్డ్ లయన్ లేడీ బెస్ట్ డ్రస్డ్ లయన్ కపుల్ మొదలగు విభాగాలలో మొత్తం 17 అవార్డులు రావడం చాలా ఆనందంగా ఉందని క్లబ్ చార్టర్ సభ్యులు పూర్వ జిల్లా గవర్నర్ లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు, లయన్ పి.మాలతిరఘోత్తంరెడ్డి తెలిపారు. క్లబ్ సేవలను గుర్తించి అవార్డులు అందజేసిన లయన్ ఉషామార్తకి జోన్ చైర్మన్ వెంకట్ తదితరులు కత్తతలు తెలియజేశారు.

కేయూ విశ్రాంత బోధన అధ్యాపకుల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా అధ్యాపకుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. మంగళవారం కేయూ విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో జరిగిన సమావేశంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఆచార్య ఎ.సదానందం, కార్యదర్శిగా ఆచార్య వి.రవీందర్, కోశాధికారిగా ఆచార్య జి.వీరన్న, ఉపాధ్యక్షునిగా ఆచార్యఎం. ఎర్రగట్టుస్వామి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ వి.కష్టారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రూ.2లక్షల ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండకు చెందిన చిన్నారి రక్షిత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయన్ని స్థానిక నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ప్రత్యేక ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2లక్షల ఎల్‌ఓసిని హైదరాబాద్ లోని నిమ్స్ అస్పత్రిలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రక్షిత కుటుంబ సభ్య లకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

వెన్నుపోటుదారులు పార్టీ మారితే నష్టం లేదు

నవతెలంగాణ-ఆత్మకూర్ (గీసుగొండ)

మాములు నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు నలుగురు వెళ్లినంత మాత్రాన పార్టీకి ఏమాత్రం నష్టం లేదని వ్యక్తిగత భూదందా, రియల్ ఎస్టేట్ వ్యాపారం కొరకు పార్టీలు మారే వెన్నుపోటు దారులకు రానున్న రోజులలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు. గీసుగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,ఎంపీపీ భీమగాని సౌజన్య మాట్లాడుతూ ఏమీ తెలవని అమాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులను చేసిందని పార్టీకి రాజీనామా చేసుడు కాదని దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ బిక్షతో గెలిచిన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసి నిజాయితీని నిరూపించుకోవాలని రడం శ్రావ్య భరత్ కు కాంగ్రెస్ పార్టీ తరపున సవాల్ విసిరారు .నిన్ను మండల అధ్యక్షుడు చేసిన పాపనికి ప్రతి గ్రామంలో వర్గపోరు చేసావే తప్ప ఉద్ధరించింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ పెద్దల గురించి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంతటి వారైనా పార్టీకి ద్రోహం చేస్తే ఉపేక్షించేది లేదని ఎన్ని అడ్డంకులు సష్టించిన రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ద్రోహం చేస్తున్న ఎంతటి వారైనా మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యార్థులు సైబర్ క్రైమ్ పై అవగాహనతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలని మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైల్వేగేట్ శాంతినగర్‌లోని సన్రైస్ గ్లామర్ హైస్కూల్ విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించి వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. హై స్కూల్ కరస్పాండెంట్ బోశెట్టి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వందమంది విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివద్ధి చెందుతున్న కొద్ది సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ఆడపిల్లలు సైబర్ నేరాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని, తమకు ఏవైనా ఇబ్బందులు వస్తే 100కు డయల్ చేయాలని ఈ సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, ఉపాధ్యాయులు పోశెట్టి సౌమ్య, పిఈటి వీరస్వామి ఎం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, హెచ్‌పిటి సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడోత్సవ పనుల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లేడలో ఫిబ్రవరి నాలుగో తేదీ నుండి ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రికెట్ క్రీడోత్సవ పనులను పర్వతగిరి వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బూర శ్యామ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్లమధు, మండల కోశాధికారి దబ్బేట నరేష్, మండల యువజన నాయకులు బొట్ల భాస్కర్ రాపాక రాజశేఖర్ పాల్గొన్నారు.

మైనార్టీ లబ్ధిదారులకు రుణమేళ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీ సభ్యులకు 2022-23 గాను దరఖాస్తు చేసుకున్న మైనారిటీ సభ్యులందరూ , హాజరుకావాలని ఎంపీడీవో తూర్పాటి సునీత తెలిపారు.ఫిబ్రవరి 2వ తారీఖు ఎలుకతుర్తి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఉదయం 10 గంటలకు హాజరు కావాలి. బ్యాంకు అధికారులతో అదే రోజు లోను పెట్టుకున్న సభ్యులందరికీ ఇంటర్వ్యూ సంబంధిత పలు బ్యాంకు అధికారులు వస్తున్నారు అని తెలిపారు.మండలంలో ఉన్న 19 గ్రామాలకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్న ముస్లిం మైనార్టీ సభ్యులు హాజరుకావాలని ,ఆమె 19 గ్రామాల కార్యదర్శులకు ఆదేశించారు. గ్రామాల్లో దండోరా వేసి సభ్యులందరికీ తెలియజేయాలని కోరారు.

మనఊరు-మనబడి ప్రణాళిక పనుల పరిశీలన

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి ప్రణాళిక పనులను స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. మండలంలో బుధరావుపేట చాలా పెద్ద గ్రామం అని, నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బుధరావుపేట గ్రామాన్ని ప్రత్యేక చొరవతో అభివద్ధి దిశలో నడిపేందుకు గ్రామాలలో ఉన్న పాఠశాలలకు జడ్పీహెచ్‌ఎస్ సెక్షన్ కు రూపాయలు 58.30 లక్షలు, ప్రైమరీ సెక్షన్ కు రూపాయలు 40.30 లక్షలు,ఉర్దూ మీడియం కు రూపాయలు 3.50లక్షలతో అభివద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీపీ వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య,స్థానిక సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్,ఎంపిటిసి షేక్ సుభాన్ బి- మౌలానా,సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్ పార్టీ నాయకులు పసునూరి వెంకటేశ్వర్లు సోమారపు రవి ఎర్రబెల్లి మల్లయ్య తదితరులు నాయకులు ఉన్నారు.

జంతు సంరక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-నడికూడ

జంతు హింస నివారణ సంఘం, హనుమకొండ జిల్లా కార్యదర్శి జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె. వి.నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నడికూడ గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతు సంక్షేమం కొరకు ప్రతి పౌరుడు విధిగా పాటించవలసిన నిబంధనలు తెలియపరుస్తూ అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం భారతదేశంలోని ప్రతి పౌరుడి విధిగా భారత రాజ్యాంగం ఆర్టికల్ 51 ఏ (జీ) లో పొందుపరచబడినదని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీని పాఠశాల నుండి గ్రామపంచాయతీ ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, రవికుమార్, పశు వైద్యాధికారులు బాలకష్ణ, వినయ్ లతోపాటు సిబ్బంది కల్పన, అశోక్ సుమలత, నడికుడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపీటీసీ అప్పం చేరాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టాభి, వారి సిబ్బంది ప్రోత్సాహంతో ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించి ,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

తహరాపూర్‌లో ఎండిపోతున్న వరి పంట


అయోమయంలో అన్నదాతలు- అధికారుల క్షేత్ర సందర్శన




నవతెలంగాణ-శాయంపేట

యాసంగి సీజన్లో వేసిన వరి పంట నెల రోజులకే ఎండిపోవడంతో రైతు ఆందోళన చెందుతున్నారు. కొత్త రకం వంగడం వల్ల పంట ఎండిపోతుందా, నేల సమస్యవల్ల పంట ఎండి పోతుందా తెలియక ఆ యోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆరెకరాల పంట ఎండిపోవడంతో ఏవో గంగాజమున సందర్శించి పంటను పరిశీలించి చౌడు నేల సమస్య వల్ల పంట ఎండిపోయిందని గుర్తించారు. వివరాల్లోకి వెళితేమండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన అల్లం రాజ కొమురయ్య, మొగిలి ఆరెకరాల్లో యాసంగి సీజన్లో అన్నం రకానికి చెందిన వరి విత్తనం నాటాడు. నెలఐదు రోజులకే పంట పూర్తిగా ఎండిపోయిందని, దీంతో తనకు రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు. ఈ విషయాన్ని విత్తనకంపెనీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వరి పంట ఎండిపోవడంతో వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వడంతో, విషయం తెలుసుకున్న ఏవో గంగాజమున, ఏఈఓ రాకేష్ మంగళవారం పంట క్షేత్రాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. నేలలో విపరీతమైన చౌడు ఉండడం వల్లనే పంట ఎండిపోయినట్లు అధికారులు గుర్తించారు. పంట సాగుకు ముందు వ్యవసాయ భూమిలో జిప్సం, జీలగలు, పెంట వేసినట్లయితే పంట నష్టం జరిగి ఉండేది కాదని తెలిపారు. పంట తీసివేశాక మట్టి నమూనాల సేకరించి భూసార పరీక్ష చేయించాలని సూచించారు. ప్రస్తుతం చైటేడ్‌జింక్‌ఎకరాకు 200 గ్రాములు స్ప్రే చేయాలని, పురుగు తెగులు నివారణకు ఎకరాకు శాప్ 200 గ్రాములు పిచి కారి చేయాలని ఏవో గంగా జమున రైతులకు సూచించారు.







సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని దుబ్బగూడెం క్రాస్ రోడ్ నుండి చంద్రగిరి వరకు బీటీ రోడ్ మంజూరు అయిన నేపథ్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాతాగణేష్, సర్పంచ్ బానోత్ కోటి, ఎంపీటీసీ చెరుకుపల్లి ఉపేంద్ర, జిల్లా ఆత్మ కమిటి సభ్యులు బానోత్ తులస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ఫిబ్రవరి 11వ తేదీన జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలీసు స్టేషను పరిధిలో నమోదు అయిన యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనాలు తదితర రాజీపడే కేసులకు మెగాలోక్ అదాలత్ ద్వారా ఇరువురు రాజీపడి పరిష్కరించుకోవడం కేసులు క్లోజ్ చేసుకునే అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ నెల 1 నుండి ఫిబ్రవరి 11వ తేదీ వరకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు, నేరస్థులు ఇరువురు తమ ఆధార్ కార్డులతో ఖమ్మం కోర్టుకు హజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీసు స్టేషనులో సంప్రదించాలని ఎస్సై బానోతు వెంకన్న కోరారు.

జనగామ మున్సిపాలిటీలో...

నాయకుడు లేని సైన్యంలా కాంగ్రెస్..!

కలిసొచ్చే కాలం కోసం ఎదురుచూస్తున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక మున్సిపాలిటీగా వర్ధిల్లిన జనగామలో ఒక వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నేడు అక్కడే నాయకుడు లేని సైన్యంలా మారింది. ఆ పార్టీకి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరున్న నాయకులున్నప్పటికీ ఆధిపత్య పోరులో ఎవరి బలం ఎంతో నిరూపించుకునే ప్రయత్నంలో తలోదారిలో ప్రయాణిస్తున్నారు. స్థానికంగా పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పార్టీని గాలికి వదిలేశారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికార పార్టీలో ముసలం పుట్టి మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టే స్థాయికి అసమ్మతి చేరుకున్నా ఆ అవకాశాన్ని అందిపుచ్చుకునే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లేకపోవడం కార్యకర్తలకు ఆందోళన కలిగిస్తుంది. కాలం కలిసి రాకపోతుందా అనే చిన్న ఆశతో ప్రస్తుత కౌన్సిలర్లు అందుబాటులో ఉన్నవనరులతో తమ స్థాయికి తగ్గట్లుగా అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు చేస్తున్న ప్రయత్నాలకు వెన్నుదన్నుగా నిలిచి తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిన నాయకత్వం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. జనగామలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మూడు ముక్కలైన సంగతి అందరికీ తెలిసిందే. మూడు వర్గాలుగా విడిపోయిన నాయకులు పార్టీ కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు.

రాజకీయ ఎత్తుగడలు శూన్యం...

కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజల ఆదరణ లభిస్తున్నా ఆ ఆదరణను క్యాష్ చేసుకునే రాజకీయ ఎత్తుగడలు పార్టీలో లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీని స్థానికంగా మాత్రం పట్టణ ప్రజలు కాంగ్రెస్ ఉనికిని కాపాడుతూనే ఉన్నారు. 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయగా టీఆర్ఎస్ పార్టీ గాలి ఎంత వీచినప్పటికిని 10 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించారు.ఆఎన్నికల్లో 13 మంది టీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు నలుగురు బిజెపి, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందిన విషయం తెలిసిందే. గెలుపొందిన 10 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల నుండి ఆ తర్వాత జరిగిన పరిణామాలతో మారబోయిన పాండు, మల్లిగారి చంద్రకళలు అధికార పార్టీలో చేరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్‌లో చేరిన మారబోయిన పాండు ఏకంగా టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం. పార్టీ మారుతున్న సమయంలో కనీసం ఆ ఇరువురు కౌన్సిలర్లను బుజ్జగించే ప్రయత్నం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రస్తుతము మున్సిపల్ చైర్ పర్సన్ పై, నియోజకవర్గ నాయకత్వంపై అసమ్మతి బావుటా ఎగురవేసిన అధికార పార్టీ కౌన్సిలర్లను సంప్రదించేందుకు కూడా కాంగ్రెస్ నాయకత్వం ముందుకు రాకపోవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి ఆధ్వర్యంలో కొద్దో గొప్పో తమ ప్రయత్నాలు తాము కొనసాగిస్తున్నారు. అవిశ్వాసం పెట్టేందుకు అధికార పార్టీలో అవకాశం లేని పక్షంలో తమకైనా మద్దతు ఇవ్వాలని టిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లను సంప్రదించినట్లు సమాచారం. కాలం కలిసి రాకపోతుందా..? తమ వ్యూహాలు ఫలించకపోతాయా..? అనే ఆశావాద దృక్పథంతోనే కాంగ్రెస్ కౌన్సిలర్లు ముందుకు సాగుతున్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో నకిలీలను గుర్తించాలి

సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వాలి - ఎన్పీఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్



నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయుల బదిలీలుపదోన్నతుల్లో నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లను జతచేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎన్పిఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణంలోని జిల్లా ప్రజాసంఘాల కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్పిఆర్డీ జనగామ జిల్లా కమిటీ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో నకిలీ వికలాంగులను గుర్తించి, సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం నిజమైన వికలాంగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2012 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నకిలీ ఉపాధ్యాయ వికలాంగులు ఉన్నారని వారిని గుర్తించి, చర్యలు తీసుకోవాలనీ అనేక సార్లు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి, జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం జరగలేదన్నారు. శారీరక వికలాంగులకంటే చెవుడు, దృష్టిలోపం ఉన్న వారిలో ఎక్కువ మంది నకిలీలు ఉన్నారని ఆరోపించారు. 2012లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దొంగచెవుడు టీచర్ల దందాల్లో సస్పెండ్ అయ్యి, ఆ తర్వాత పెండింగ్ విచారణలో మళ్ళీ నియామకమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగుల పేరిట మెడికల్ ధ్రువీకరణ పత్రాలు సంపాదించిన ఉపాధ్యాయులందరికి ముందస్తుగా స్థానిక జనగామ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రివైద్యులతో ఫిజికల్ వెరిఫికేషన్ చేయించాలన్నారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సదరం సర్టిఫికెట్ కాకుండా ఇతరత్రా మ్యానువల్ సర్టిఫికెట్లు సమర్పించే అవకాశం ఇవ్వొద్దని తెలిపారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం నిజమైన వికలాంగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నకిలీలను గుర్తించి, వారికి నకిలీ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీలను గుర్తించకపోతే ఎన్పిఆర్డీ నకిలీ వికలాంగ ఉపాధ్యాయులను గుర్తిస్తుందని, అవసరం అయితే పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రాజేశ్వరి, పిట్టల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు బండవరం శ్రీదేవి, కొత్తపల్లి రమేష్, జిల్లా కోశాధికారులు ఇట్టబోయిన మధు, నామాల రాజు, జిల్లా కమిటీ సభ్యురాలు మోతే వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

సైబర్ నేరాల మోసగాళ్లపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ అధికారి జన్ను రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని తీగారం గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరగాళ్లు పలు రకాల కారణాలతో మైమరిపించి ఆన్లైన్లో డబ్బులు లాక్కుని ప్రమాదం ఉందన్నారు. మీరు అప్రమత్తంగా ఉండి మీ దృష్టికి వచ్చిన వాటిని పోలీసులకు సమాచారం అందిస్తే పరిష్కరిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. రన్నింగ్ పోటీలో థర్డ్ ప్లేస్ సాధించిన నూకల శ్రీ వాణిని శాల్వాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని ఎదునూరి బులక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం అందించడం జరిగింది. కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ ఉపేందర్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబానికి పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి ఉపేందర్ అందజేశారు. కుటుంబానికి చొక్కారెడ్డి 1000 రూపాయలు , 50 కిలోల బియ్యం నెలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, లింగాలగణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, సిరిపురం ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్, వడ్డీచేర్ల ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, లింగలఘనపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కడకంచి రమేష్, బూరుగు మహర్షి, బిట్ల ఉప్పలయ్య, చొక్కరెడ్డి, బెజ్జం రామ్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుసుమ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కోత్తపేట గ్రామంలో ఇటీవల చనిపోయిన కన్నెకంటి కుసుమ కుటుంబాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బి బ్లాక్ అధ్యక్షులు తాడెం సామ్రాట్, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏంపిటిసి భుక్యా లక్ష్మి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సంపత్, గార్ల యూత్ ప్రెసిడెంట్ శ్రీను, మండల సోషల్ మిడియా కో ఆర్డినేటర్ కొల్లిపాక రవి, బోమ్మకంటి రాంబాబు, గంగావత్ రవి నాయక్, భుక్యా క్రిష్ణ, మాతంగి ఉపేందర్, రామూర్తి, కరంపుడి. రాజు, మాడే బాబు, వెంకన్న, రఘు, గొగ్గెల పాపారావు, కాయం, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.





గుంపెళ్లగూడెంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూర్ పంచాయతీ గుంపెళ్లగూడెంలో మిని సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించనున్న కబడ్డీ పోటీలను ఎస్సై బానోత్ వెంకన్న, ఇల్లందు నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ నాయకురాలు, సీతంపేట ఎంపిటీసీ గుండె బోయిన నాగమణిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. సమాజంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో జాతర నిర్వహకులు ఈ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహకులు ఇర్ప రంజిత్,జానీ, చింత రామకృష్ణ, జనార్దన్, సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎస్సై సతీష్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై గండ్రతి సతీష్ అన్నారు. మంగళవారం మాటేడు జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ యువ నాయకులు మణిరాజ్ ఆర్థిక సహాయంతో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గురువుల సూచనలు పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. ఆర్థిక సహకారాన్ని అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజు, సంస్థ ప్రతినిధి, జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సంస్థ మండల సహాయ కార్యదర్శి మహంకాళి సురేందర్, సభ్యులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం సందర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు ఉచిత కంటి పరీక్షా శిబిరంను మంగళవారం మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన వసతులు, సౌకర్యాలపై ఎంపిడిఓ, వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, 18 సంవత్సరాలు నిండి కంటికి సంబంధించి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరిని శిబిరానికి తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని, శిబిరంలో అన్ని వసతులు కల్పించి ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా చూడాలని ఎంపిడివోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గుగులోత్ మంగిలాల్, పగడాల శ్రీనివాస్, నంధగిరి భద్రయ్య, వీరబోయిన సంపత్, బొబ్బిలి కిరణ్, ఎంపిడిఓ బి.వి చలపతి రావు, ఎంపిఓ వెంకట రమణ, డాక్టర్ సాగర్, డిఇఓ ప్రేమ్‌చంద్, కరుణ, ఎఎన్ఎం సులోచన, అచ్చమ్మ, సిహెచ్ఓ చందు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పరశురామ్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రస్తుత తరుణంలో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని విసునూరులో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు రావడం వల్ల వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా పెరిగిందన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు కాట్రాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరాకు ఐదు కిలోలు లేదా క్లోరిన్ట్రానిప్రోలు ఎకరాకు నాలుగు కిలోలు ఇసుకలో కలిపి చల్లాలని సూచించారు. వరి పొలాల్లో జింకు లోపం ఉన్నట్లయితే ఎకరాకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.వరిపంటను తెగుల బారి నుండి కాపాడుకునేందుకు రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు.రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు ఆయిల్ పామ్ పంట సాగు పట్ల రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుకి ఆసక్తిగల రైతులు తమ యొక్క గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మొక్కలకు, డ్రిప్పుకు డిడిలు అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్తినేని వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేతో రైతులకు లాభం : వరలక్ష్మి



నవతెలంగాణ-పాలకుర్తి

డ్రోన్ స్ప్రేవల్ల రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని ఈరవెన్నులో డ్రోన్ స్ప్రేను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ స్ప్రే వల్ల సమయం ఆదా అవుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రోన్ స్ప్రే చేయవచ్చని అన్నారు. స్ప్రే సమయంలో మందు వృథా కాకుండా సరిపడా నీటితో స్ప్రే చేస్తారని తెలిపారు. డ్రోన్ స్ప్రే వల్ల ప్రతి మొక్కకు మందు అందేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. డ్రోన్ స్ప్రేవల్ల రైతులు ఆరోగ్యాలను కాపాడుకునే అవకాశం ఉందని సూచించారు. చేతి పంపుతో స్ప్రే చేయడం వల్ల రైతులు అనారోగ్యాలకు గురవుతున్నారని, అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రే పై రైతులు దృష్టి పెట్టి ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణి, ఉప సర్పంచ్ ఐలయ్య రైతులు కోడిశాల బాబు, వెంకన్న, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి




నవతెలంగాణ-లింగాలగణపురం

మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కాలేజీని లింగాల ఘనపురం మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ జయశ్రీ మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు,స్టేషన్‌ఘనపూర్ శాసనసభ్యులు రాజయ్యతో మాట్లాడి మండల కేంద్రంలోనే ప్రభుత్వ కాలేజ్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని, కాలేజీ ఏర్పాటుకు వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాలఘనపురం పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ చెన్నూరి మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సాదం విజయ మనోహర్, కాటం కుమారస్వామి, వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మనబడి పనులు వేగవంతం చేయాలి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో కొనసాగుతున్న మన ఊరు-మనబడి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, మండల ప్రత్యేక అధికారి ఎస్టీ ఖుర్షీద్ అన్నారు. మంగళవారం గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ చింతల భాస్కర్ రావుతో కలిసి ఎంపీపీ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వం మనఊరు-మనబడి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. పోచంపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ, సుధగాని యాదలక్ష్మి మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. దృష్టిలోపరహిత సమాజ స్థాపనే లక్ష్యంగా కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పథకాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారునికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ సోమన్న, రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, ఎంపీఓ సత్యనారాయణ, ఏఈ అశోక్, వైద్యాధికారి ఝాన్సీ,మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, కుందూరు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాసాల వెంకన్న, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, పసునూరి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ శివరాత్రి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలను ఉపసంహరించుకోవాలని : సీపీఐ ఎంఎల్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎసిడి చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రజాపంథా పార్టీ సీనియర్ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేసి సబ్‌స్టేషన్ ఎఇ సింధుకి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఉన్న ఛార్జీలనే నిరుపేదలు భరించలేకపోతున్నారని, మళ్లీ ఏసీడి చార్జీల పేరుతో పెంచడం వల్ల ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఏసీడీ చార్జీలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 24 గంటల పేరుతో ఇస్తున్న మనీ గొప్పలు చెప్పిందని అలాంటిది ఇప్పుడు రైతులకు కరెంటును 9 గంటలకే కుదించారన్నారు. తక్షణమే 24 గంటల కరెంటు వ్యవసాయ పంప్‌సెట్లకు ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి ఉచితంగా కరెంట్‌ను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా నాయకులు పల్లెల పాపారావు, ఇరుగు అనిల్, చదల ప్రశాంత్, జిల్లా మురళి, రాములు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ పేదలకు సీఎంఆర్ అండగా ఉంటుందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పలు గ్రామాలకు చెందిన బాధితులకు జెడ్పీ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌తో కలిసి సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ ఆసుపత్రి బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నారని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లోని 12 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల 79 వేల ఎనిమిది వందల రూపాయల చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, పాలకుర్తి ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అనుముల అంజిరావు తదితరులు పాల్గొన్నారు.

అభినందన సేవారత్న అవార్డ్స్- 2023 పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ

సోషల్ సర్వీసు సోసైటీ జిల్లా 20వ వార్షికోత్సవం సందర్భంగా అభినందన, సేవారత్న అవార్డు 2023 ప్రధానం చేసే కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక విజయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కార్యక్రమం నిర్వహణ కవులు అంబాల శివనాథ్ గౌడ్, గడ్డం మనోజ్‌లు మాట్లాడుతూ సమకాలీన సమస్యలపై కవి సమ్మేళనం, రాష్ట్ర హస్తకళా అవార్డు గ్రహీత, జనగామ రచయితల సంఘం, అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి 50వ జన్మదిన వేడుకల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు సాయంత్రం 5 గంటలకు విజయ కాన్ఫరెన్స్ హాల్‌లో జరుగుతుందని,కవులు కళాకారులు పాల్గొనాలని కోరారు. జి.కృష్ణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.రాజమౌళి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ రుద్రోజు శిరీష, కేశోజు రుక్మాచారిలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ, సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, సోమనర్సింహచారి, అంబాల శివనాద్ గౌడ్‌గడ్డం మనోజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


నైట్ వాచ్‌మెన్ బిక్షం సేవలు మరువలేనివి



నవతెలంగాణ-పాలకుర్తి

ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం అందే బిక్షంను స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అన్నారు. పాలకుర్తి ఉన్నత పాఠశాలలో నైట్ వాచ్మెన్‌గా పనిచేసిన బిక్షం మంగళవారం పదవి విరమణ పొందడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి సర్పంచ్ యాకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడంతో పాఠశాల అభివృద్ధికి నేను సైతం అంటూ భిక్షం తన వంతు సహాయంగా పది వేల రూపాయలు అందించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. 42సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో 21 సంవత్సరాల పాటు నైట్ వాచ్మెన్‌గా సేవలు అందించారని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో 10,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించడంతో మంత్రి ఎర్రబెల్లి భిక్షంను ఘనంగా సన్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జీడి సమ్మయ్య, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, ఉప్పలయ్య గుగులోత్ బలరాం నాయక్, అన్నావజ్జుల నరసింహమూర్తి, అశోక్, దీప, విజయ్ కుమారి పాల్గొన్నారు.


వైయస్సార్ తెలంగాణ పార్టీనీ ప్రజలు ఆదరించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వైయస్సార్ తెలంగాణ పార్టీని ప్రజలందరూ ఆదరించి రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు వివిధ పార్టీల నుండి వైఎస్ఆర్ టిపిలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నియోజక వర్గ ఇంఛార్జి సంగాల యార్మియా అధ్వర్యంలో చేరారు. ఈ నెల2న వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిళ బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, దారం మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొం కూరి బాబు, నమిండ్ల మలాకి, పౌలు, సొలొమోను, పేతురు, సామ్యేల్, శ్రీని వాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సాయికి ప్రశంసా పత్రం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలానికి చెందిన తోనుపునూరి సాయి కృష్ణ సహాయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధినేత 200 యూనిట్ల రక్తం సేకరించినందుకు, 42 సార్లు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. అతని దాతత్వ గుణాన్ని గుర్తించిన రెడ్ కార్డ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ, స్టేట్ ఈసీ మెంబర్ రావుల రవిచంద్ర రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు తహసిల్దార్ యోగేశ్వర రావు జిల్లా ఉత్తమ తాసిల్దార్‌గా ఎంపికైనందున శాలువాతో ఘనంగా సత్కరించినట్లు కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎల్లారెడ్డి, రాజు నాయక్ పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-కొత్తగూడ

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయులకు మాత్రమే ఏజెన్సీ ప్రమోషన్లు ఇవ్వాలని ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అడక్వసి పదంను తొలగించి ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయులకు రావాల్సిన కామన్‌రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.బదిలీలల్లో ఏజెన్సీలో గిరిజనేతర ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. గిరిజ నేతర ఉపాధ్యాయ సంఘాలు అడక్వసి పదంనుచేర్చి ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్


మండలంలోని అమర్‌సింగ్ తండాలో గుడుంబా దందాపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమర్‌సింగ్ తండాలో భూక్య అమీనా, భుక్య సురేందర్‌ల దగ్గర నుండి పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల మహేష్ గుడుంబాను కొనుగోలు చేస్తూ తండా సమీప గ్రామాలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారని తండావాసులు ఆరోపించారు. ఈ అక్రమ దందాపై తండాకు చెందిన జాటోతు సురేందర్, జాటోతు సురేష్‌లు గుడుంబా వ్యాపారులను నిలదీయగా బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు.

విద్యార్థుల విహార యాత్ర

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

విహార యాత్రలు విజ్ఞానాన్ని,వినోదాన్ని,ఆహ్లాదాన్ని,ఆనందాన్ని కలిగిస్తాయని కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు. పిల్లలకు ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించడానికి విహార యాత్ర చేపట్టినట్లు యాత్రలో భాగంగా భువనగిరి కోటను సందర్శించి అక్కడి నుండి హైదరాబాద్‌లో చారిత్రక కట్టడాలను సందర్శించినట్లు తెలిపారు. విహారయాత్రలో విద్యార్థినీ, విద్యార్థులు పలు కట్టడాల విశేషాలు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ విజ్ఞాన, విహార యాత్రలో ఉపాధ్యాయులు చాట్ల దామోదర్, పద్మ, విజయ, ఆయా రజిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 01 ఫిబ్రవరి 2023

సీతారామాంజనేయ ఆలయంలో వార్షిక ఉత్సవాలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాపురం బోరు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం 18వ, వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం స్వామి వారి కళ్యాణం జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలతోపాటు మంగళవారం కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. వెయ్యి మందికి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జీడికంటి మధుసూదనాచార్యులు, కష్ణ ప్రసాదాచార్యులు, పరాంకుశం కష్ణ మాచార్యులు, దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షురాలు కొల్లి దేవకీ, కరి వెంకాయమ్మ, దేవాలయ కమిటీ అధ్యక్షులు నర్రా శ్రీధర్, కార్యదర్శి చినబాబు, కోశాదికారి సరోజన, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బండం జ్యోతి కూతురు మదుల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మంథని ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్ బాబు విషయం తెలుసుకుని నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చు నిమిత్తం తక్షణ సహాయం కింద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేశారు. దుద్దిల శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు నాగరాజు మదుల కుటుంబ సభ్యులకు సంబంధిత ఎల్‌ఓసిని అందజేశారు.



సొసైటీ డైరెక్టర్ పదవులకు ఉప ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట రైతు సేవా సహకార సంఘంలో సభ్యుల మ్రుతితో ఖాళీ ఐన 8, 10 డైరెక్టర్ స్థానాలకు ఉప ఎన్నిక నిర్వహించాలని మాల మహానాడు అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ మంగళవారం జిల్లా సహకార అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘంలోని 8వ, 10వ వార్డు డైరెక్టర్లుగా ఉన్న చెట్టుపల్లి సురేష్, కడారి రాజన్నలు మతి చెందారని రెండు సంవత్సరాలు గడచినా సహకార సంఘం అధికారులు ఆయా స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఎన్నికలు నిర్వహించి ఆ స్థానాల్లోని రైతులకు, ప్రజలకు సేవ చేసేందుకు డైరెక్టర్ల ఎన్నికకు ఉప ఎన్నికలు నిర్వహించి ఆ స్థానాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పరీక్షల్లో విజయం సాధించాలి : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మంగపేట :

విద్యార్థుల ముందున్న కాలమంతా పరీక్షా కాలమని క్రమశిక్షణ పట్టుదలతో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం కళాశాల ప్రథమ సంవంత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే నిరంతర శ్రమ అవసరమన్నారు. కళాశాలలో నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వై.రేణుకాదేవి, ఎం.సంతోష్ కుమార్, జె.జ్యోతిర్మయి, ఎం.లక్ష్మణ్, సిహెచ్.శైలేందర్, జి.సతీష్ కుమార్, ఎస్.అశోక్, పి.అనిల్ కుమార్, ఎం.చిరంజీవి, కె.శ్యామ్, టి.నరేష్, బోధనేతర సిబ్బంది దేవదాసు,లక్ష్మీ పాల్గొన్నారు



ప్రతిభను గుర్తించి సన్మానం

నవతెలంగాణ-మంగపేట :

మండలంలోని ఆదివాసీ గిరిజనగూడెమైన నిమ్మగూడెం అడవి ప్రాంతంలో నివశిస్తున్న మద్దెల సమ్మక్క తనదైన శైలిలో పాటలు పాడుతూ గూడాన్ని అలరిస్తుండడంతో గుర్తించిన శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ తన నిమ్మగూడెం వెళ్లి ఆమెను సాదరంగా కలిసారు. ఆమెకు ఆదివాసీ గానకోకిల అనే బిరుదునిచ్చి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ తన కళను గుర్తించి ప్రోత్సాహం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, మునిగల మహేష్, ఇందారపు రమేష్, జైభీమ్ రాంమోహన్, చిట్యాల రాజశేఖర్, కర్రి నరసింహ వర్మ, మద్దెల విష్ణు, కనుకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.



రహదారి పై నరక ప్రయాణం

నవతెలంగాణ-వాజేడు

రహదారి పై ప్రయాణం వాహనదారులకు నరక ప్రాయంగా మారింది. రహదారి పై వెళ్లే వాహన దారుల కళ్లలోకి దుమ్ముదూళి వెళ్లడమే కాకుండా ఊపిరి తీసుకోలేక ఇబ్బందులకు గురౌతున్నారు. జగన్నాథ పురం నుండి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టేందుకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ రహదారిపై గోతులు ఉన్న చోట తవ్వకాలు జరిపి బూడిదతో కూడిన కంకర పోసి వదిలేశారు. అధిక లోడుతో నిత్యం వందల కొద్దీ ఇసుక లారీలు నడవడం వల్ల బూడిద లేచి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగి మృత్యువాత పడే పరిస్థితి నెలకొంది. అధికారుల పర్యవేక్షణలో లోపం కారణంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా మారింది. అధికారులు స్పందించి త్వరితగతిన రహదారి పనులు పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బాలికలకు కరాటే శిక్షణ తరగతులు

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల, కాటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికలకు ఉచిత కరాటే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. కోచ్ చందా హనుమంతరావు, కాటాపూర్ పాఠశాల కోచ్ నాలి స్వామి మాట్లాడుతూ బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలపడేలా చేస్తుందన్నారు. కరాటే తరగతుల వలన బాలికలకు ఆత్మరక్షణ ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీజేపీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ -పలిమెల

పలిమెల మండల కేంద్రం లో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ పాల్గొని త్వరలో ప్రారంభించనున్న పాదయాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోయాల్కర్ నిరంజన్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, కాటారం ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, పలిమేల మండల ప్రధాన కార్యదర్శి పానెం బాలు,కుమ్మరి శ్రీను2, ఉపాధ్యక్షుడు గోమస రవీందర్, మండల అధ్యక్షులు లంగరి ఉపేందర్, మోర్చ మండల అద్యక్షులు ఏర్కరి జయకార్, మోర్చ అద్యక్షులు పీర్ల శివకుమార్, నాయకులు ప్రభాకర, రాజు, మంతయ్య, సంజీవ్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

సప్లై టెండర్ల నిర్వహణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం-కాళేశ్వరం కార్యనిర్వహణధికారి కార్యాలయంలో 2023- 2024కు గాను మంగళవారం సప్లై టెండర్లు నిర్వహించారు. కాళేశ్వరం ఎంపీటీసి రేవెళ్లి మమత నాగరాజు కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి ఆలయ కార్యనిర్వహణధికారి మహేష్ , టెండర్ దారులు పాల్గొన్నారు.




సరి కొత్తగా సర్కార్ పాఠశాలలు

నవతెలంగాణ - ములుగు

నాడు అరకొర వసతులతో సర్కారు బడులు, నేడు సకల వసతులు సరికొత్త రూపురేఖలతో కార్పొరేట్ ధీటుగా మన ఊరు మన బడి తో సరికొత్త హంగులను అద్దుకున్నాయి. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 125 ప్రభుత్వ పాఠశాలలు మొదటి దశలో ఎంపిక కాగా నేటి వరకు 13 పాఠశాలలు సర్వంగ సుందరంగా ముస్తాబైనట్లు జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య పేర్కొన్నారు. జిల్లాలో విద్యాభివద్ధి ధ్యేయంగా విద్యార్థులకు పాఠశాల భవనాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో అదనపు తరగతి గదులు అధునాతన మరుగు దొడ్లు, మూత్రశాలలు తాగునీటి వసతి కిచెన్ షెడ్లు, వాకింగ్ ట్రాకులు గ్రీనరీ డ్యూయల్ డెస్కు, బ్లాక్ బోర్డులు డిజిటల్ క్లాస్ రూమ్స్ లైబ్రరీ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ ఫర్నిచర్ సమకూర్చారు. శిథిల వ్యవస్థలో ఉన్న ప్రాథమిక



పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణాలు పునర్నిర్మాణాలు చేశారు. జిల్లాకు రూ.26.5కోట్లు తో మంజూరు కాగా 13 పాఠశాలలో పూర్తయి అందుబాటులోకి వచ్చినట్టు కలెక్టర్ తెలిపారు. ఏటూర్ నాగారం మండలంలో ఆకుల వారి ఘనపురం ప్రాథమిక పాఠశాల, ఏటూర్ నాగారం ప్రాథమిక పాఠశాల, గోవిందరావుపేట్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ,కన్నాయిగూడెం మండలంలో ప్రాథమిక పాఠశాల గుర్రేవుల, మంగపేట మండలం ప్రాథమిక కోన్నంత పాఠశాల బాలన్న గూడెం, ములుగు మండలం ప్రాథమిక పాఠశాల మల్లంపల్లి, తాడ్వాయి మండలం ప్రాథమిక పాఠశాల ఇంద్ర నగర్, వెంకటాపూర్ మండలం ప్రాథమిక పాఠశాల బూరుగు పేట, వెంకటాపూర్ మండలం ప్రాథమిక పాఠశాల ఇంచెన్చెరువు పల్లి, వెంకటాపురం మండలం ప్రాథమిక పాఠశాల నాయకుల గూడెం, వెంకటాపురం మండలంలో ప్రాథమిక పాఠశాల ఆర్ఆర్ పురం కాలనీ, వాజేడు మండలం ప్రాథమిక పాఠశాల బొల్లారం ప్రాథమిక పాఠశాల రామాపురం పాఠశాల భవనాలు నేటి వరకు అన్ని సౌకర్యాలతో సర్వంగా సుందరంగా ముస్తాబై అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వివరించారు.

కార్మికులకు ఆదాయం పన్ను మినహాయింపు ఇవ్వాలి

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

కోల్ ఇండియా ఉద్యోగుల మాదిరిగానే సింగరేణి , వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు కూడా ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారా మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను తగ్గించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య



అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చిలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆదాయం పన్ను విషయమై కేంద్రంలో చర్చించి ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు ఇన్కమ్ టాక్స్ తగ్గించి స్లాబ్ రేట్లు పెంచాలని కోరారు. అట్లాగే కోల్ ఇండియాలో మాదిరిగానే సింగరేణి ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని, అట్లాగే పేరిక్స్ ,అలవెన్స్ లపై సింగరేణి అధికారులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో చర్చించి ఎనిమిది లక్షల లోపు ఆదాయం ఉన్న కార్మికులందరికీ ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని సీతారామయ్య ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శులు మాతంగి రామచందర్, జి శ్రీనివాస్,ఎం విజేందర్, ఫిట్ సెక్రటరీలు పి. శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, ఎల్ శంకర్ ఎం శ్రీనివాస్,ఎస్ రమేష్, పి నారాయణ, కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పోడు భూ పట్టాల పంపిణీకి చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో అర్హులందరికీ తప్పనిసరిగా పోడు భూముల పట్టాల పంపిణీ చేయాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. పోడు భూముల పట్టాల పంపిణీ పై మంగళవారం సంబంధిత అధికారులతో ప్రగతి భవన్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం ప్రకారం పట్టాలు పంపిణీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం జిల్లాలలో బృందాలతో సర్వే,గ్రామ సభలు, ఎస్.డి.ఎల్.సి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం తరువాత అర్హులకు భూ పట్టా,పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారని, జిల్లాలో అర్హుల ఎంపిక, వారి దరఖాస్తు ఆమోదం, పాస్ పుస్తకాలు ముద్రణ వంటి పనులు పూర్తి చేసి సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాలో పోడు భూముల పట్టాల కోసం 7568 మంది గిరిజనులు, 17826 గిరిజనేతరులు ద్వారా మొత్తం. 25394 మంది దరఖాస్తు చేసుకున్నారని, 100శాతం క్షేత్రస్థాయిలో బృందాలతో సర్వే, గ్రామ సభలు పూర్తి చేశామని, ఎస్.డి.ఎల్.సి 689 గిరిజన దరఖాస్తులు సిఫార్సు చేసిందని, ముందస్తుగా వాటిని డి.ఎల్.సి.లో మరోసారి పరిశీలించి, ఆమోదించిన వాటిని ఎస్.ఎల్.సి.కి పంపి పాస్ పుస్తకాలు ముద్రణ కోసం వివరాలు నమోదు కావాలని పేర్కొన్నారు. జిల్లాలో వచ్చిన 7568 గిరిజనుల దరఖాస్తులో క్షేత్రస్థాయి పరిశీలన సమయంలో 3400 దరఖాస్తులు



ఫీల్డ్ లో ఉన్నట్లు గుర్తించామని, వాటిలో 689 ఆమోదించామని, మిగిలిన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుంచి ఉన్న గిరిజనులకు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. దరఖాస్తులు పరిశీలించే సమయంలో అంతకు ముందు నుంచి భూమి సాగు ఉన్నట్లు రెండు ఆధారాలు సమర్పిస్తే వెంటనే ఆమోదించాలన్నారు. జిల్లాలో వచ్చిన ఏ ఒక్క దరఖాస్తును ఇప్పటి వరకు తిరస్కరించలేదని, తిరస్కరించే దరఖాస్తులకు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, డి.ఎఫ్.ఓ. బి లావణ్య, ఆర్‌డిఓ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎఫ్ఆం.ఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

మోటార్‌కు మరమ్మతులు ఎప్పుడో ?



నవతెలంగాణ-పలిమెల

నాడు సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం మోదేడు గ్రామంలో సౌర విద్యుత్‌తో నడిచే మోటార్ ఏర్పాటు చేసి గ్రామానికి నీళ్ళు అందించారు. 10, 15 ఏండ్లపాటు ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. గ్రామస్తులందరికి నీరందింది. నేడు మరమ్మతులకు నోచుకోక చుక్కనీరు రాని పరిస్థితి నెలకొంది. మిషన్ బగీరత నీళ్ళు సరిపడా రావడంలేదని, సౌర మోటార్ రిపేర్ చేస్తే నీటి సమస్య తీరుతుందని గ్రాస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామంతో పాటు బడిపిల్లలు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలకు ఇంటి నుండి తెచుకున్న ఒక్క బాటిల్ అన్ని అవసరాలకు వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పాఠశాలకు సపరేట్ బోరుమోటార్ ఏర్పాటు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మోటార్‌కు మరమ్మతు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఒక్క వాటర్ బాటిల్‌తోనే సరి



బడికి వచ్చిన పిల్లలు తాగు నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇంటి దగ్గరనుండి తెచ్చుకున్న ఒక్క బాటిల్ నీళ్ళే అన్నం తినేటప్పుడు , మధ్యలో దాహం వేసినప్పుడు వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ తో నడిచే మోటార్ కరాబవడం, మిషన్ బగీరత వాటర్ సరిపడా రాకపోవడంతో బడికి వచ్చే పిల్లలు తాగే నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని ఆఫీసర్లను కోరుతున్నాను.

: పీఎస్ టీచర్ రమేష్‌కుమార్

సపరేట్ మోటార్ ఏర్పాటు చేయాలి



గ్రామంలో అందరూ పేద వారు కావడంతో రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో ప్రతీ రోజు కూలికి పోవాల్సిందే. దీంతో చిన్న పిల్లలను అంగన్వాడీలో వదిలేసి తల్లిదండ్రులు పనికి వెళ్తారు. పిల్లలకు అన్నీ ఉన్నా గుక్కెడు నీళ్ళు లేకపోతె ఇబ్బంది. అటో ఇటో జేసి నీళ్ళు అందిస్తున్నా కానీ బడి వద్ద బోరు మోటారు ఉంటె సమస్య తీరుతుంది.

- అంగన్‌వాడీ టీచర్ మేకల లలిత

విజేతలకు అభినందన

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని సల్పాల దేవికను, ఆంగ్ల ఉపాధ్యాయులు సక్కారాం నాయక్‌ను ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి తిరుపతి మధు దేవేందర్ రాజయ్య సర్దార్ సింగ్ రాజు ప్రవీణ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిలుకలాది గుట్టలల్ల మినీ మేడారం

నవతెలంగాణ - ములుగు

గిరిజనుల ఆరాధ్య దైవాలు, పల్లె ప్రజల ఇలవేల్పులు సమ్మక్క సారలక్క మొక్కులు చెల్లించుకునేందుకు గ్రామ సీమల్లో సందడి మొదలైంది. చీరలు, సారెలు పసుపు కుంకుమలు కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు గ్రామీణ ప్రజలు సమయాత్తమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమ్మక్క- సారలక్కల పూనకాలతో భక్తుల సందడి మొదలవనున్నది. బుధ, గురువారాల్లో మొక్కులు తీర్చుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సమ్మక్క - సారలమ్మ దర్శనం కోసం భక్తులు భారీగా తరలి రానున్నారు. ఇందుకోసం ప్రభుత్వ అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించనున్నది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ప్రతి రెండేళ్లకోసారి సమ్మక్క సారలమ్మ మహా జాతర జరుగుతున్న విషయం తెలిసిందే. అదే రోజుల్లో మినీ మేడారం జాతర నిర్వహిస్తారు. మండ మెలిగే కార్యక్రమంతో ఈ జాతర ప్రారంభమవుతుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి ఆదివాసీలు, గిరిజనులు ప్రైవేట్ వాహనాలలో జాతరకు భారీ సంఖ్యలో తరలివస్తారని నిర్వాహకులు తెలిపారు.

సారక్కను దర్శించుకున్న టీడబ్ల్యూటీయూ

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలో ఐలపూర్ గ్రామంలో జరుగునున్న సమ్మక్క,సారలమ్మ జాతర సందర్భంగా మంగళవారం టిడబ్ల్యూటియూ రాష్ట్ర అద్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్, పుజారులు గ్రామ పెద్దలతో మమేకమై సారలమ్మను దర్శించుకున్నారు. అనంతరం అమ్మ వారికి పసుపు,కుంకుమాలతో పాటు 5000 రూపాయల కానుకగా ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ బుధవారం నుండి 4వ తేదీ వరకు మేడారం గ్రామంలో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ మినీ జాతరకు ఆదివాసులు, పూజారులు వారి సాంప్రదాయాల తో సర్వాయి గ్రామంలో సారలమ్మను ఐలాపురం తీసుకెళారన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పోడెం శోభన్, మాజి సర్పంచ్ సమ్మయ్య పూజారులు, వడేలు పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులకు ప్రజాప్రతినిధులంటే లెక్కలేదా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇరిగేషన్ అధికారులకు ప్రజాప్రతినిధులంటే లెక్కచేయరా.? అని మల్లారం గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఆవిర్నేని ప్రకాష్ రావు మంగళవారం ప్రకటనలో ప్రశ్నించారు. ఇటీవల మండలంలోని చిన్నతూండ్ల గ్రామపరిదిలోని అరేవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించిన ఇరిగేషన్ అధికారులు ప్రోటోకాల్ విస్మరించారని మండిపడ్డారు. అధికారులకు ప్రజాప్రతినిధులపై గౌరవం ఉంటే ప్రోటోకాల్ ప్రకారం తనకు సమాచారం ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం అయితే అధికారులపై కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం కోట్ల సొమ్ము ఖర్చు చేసి మానేరు, వాగులపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేయడం ద్వారా గుత్తేదారుల, అధికారుల జేబులు నింపడానికే తప్ప రైతులకు, ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు. చెక్ డ్యామ్ నిర్మాణాలతో బ్యాక్ వాటర్ నిలిసిపోయి పరివాహక ప్రాంతాల్లోని పంట పొలాలు కోతకు గురై రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఇందుకు మల్లారం మానేరుపై నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ ప్రక్కనున్న రైతుల పొలాలకు కోతకు గురైన సంఘటన నిదర్శనమన్నారు.

సబ్ రిజిస్టార్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు



మృతుల కుటుంబాలకు ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మంగళవారం పరామర్శించి, సహాయం అందించారు. మ వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామ పరిధి గుంటూరుపల్లికి చెందిన మారపెల్లి రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఎ పాలంపేట గ్రామానికి చెందిన మోలుగురి మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మర ణించాడు. బాధిత కుటుంబ సభ్యులను తస్లీమా మంగళవారం పరామర్శిం చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరు కుటుం బాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందించి సహదయాన్ని చాటుకున్నారు.తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు ఉన్నారు.

కేవీపీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో మంగళవారం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మెరిజాల శంకర్, కార్యదర్శి పులాల మల్లయ్య, ఉపాధ్యక్షుడు మేరిజాల రాజబాబు, సహాయ కార్యదర్శిగా మెరీజాల సత్యనారాయణను, సభ్యులుగా మధునయ్య అంకయ్య, సమ్మయ్య రామయ్య, బాలయ్య, పోచయ్య, వెంకయ్య, వెంకటయ్య, సదానందం లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. కుల వివక్షతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రతిఘటన, ఉద్యమాలు నిర్వ హించిందని తెలిపారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్, ఏర్పాటు చేయడం జరిగిందని, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ, ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ సాధించామని అన్నారు. భూమికోసం పోరాడి అనేకమంది దళితులకు, బిసిలకు భూములు ఇప్పించామని పేర్కొన్నారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మా నియామకాన్ని ఏర్పాటుచేసిన జిల్లా అధ్యక్షుడికి కతజ్ఞతలు తెలియజేశారు.

నేడు జెడ్పి చైర్మన్‌లతో ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు(బుధవారం) మధ్యాహ్నం 12.30 గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమానికి మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. విద్యార్థులు, బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి నిధులు స్వాహా

అవార్డు ఆర్భాటంలో నిధులు కాజేసిన డాక్టర్

నవ తెలంగాణ - కాటారం

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కోసం వచ్చిన నిధులు స్వహా అయినట్లు విజిలెన్స్ అధికారుల విచారణలో తేలింది. గత డిసెంబర్ 25న నవతెలంగాణ జిల్లా ఎడిషన్‌లో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్‌కు దిక్కే లేదు అనే కథనం ప్రచురితమైంది. దీనిపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా విచారణకు ఆదేశించగా మంగళవారం జిల్లా డిప్యూటీ సివిల్ సర్జన్ శ్రీదేవి విచారణ చేపట్టింది. ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కోసం కేటాయించిన నిధులలో సుమారు మూడు లక్షల 35 వేల రూపాయలను స్వాహా జరిగినట్లు విజిలెన్స్ టీం గుర్తించినట్లు తెలిసింది. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ పూనేం రామారావు మూడు లక్షల 35 వేల రూపాయలకు బిల్లులు లేకుండానే డ్రా చేసినట్లు విచారణలో తేలింది. జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా పంపిన విజిలెన్స్ అధికారుల బృందం టీం లీడర్ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీదేవి కాటారం పిహెచ్సిలో తనిఖీ చేయగా 3 లక్షల 35 వేల రూపాయలకు సంబంధించిన బిల్లులు లేనట్లుగా గుర్తించారు. అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల విషయంలో ఇలాంటి రికార్డులు చూపించలేదని.ఈ నివేదిక జిల్లా కలెక్టర్ కు అందిస్తామని డాక్టర్ శ్రీదేవి తెలిపారు. జిల్లా కలెక్టర్ పంపిన విజిలెన్స్ బృందంలో ఏవో శ్రీనివాస్,శిరీష, రాకేష్, శ్రీనివాస్ ఉన్నారు.